

తెరుచుకున్న రత్న భాండాగారం





TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
సోమవారం జూలై 15,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం జూలై 15,2024 పేజీలు :8 వెల :రూ 6/-





# ట్రంప్ పై కాల్పులు

## చెవి పై భాగం నుండి దుసుకెళ్లిన తుపాకీ తూటా

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

ఎన్సిల్వేనియాలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యంగా పేలిన తుపాకీ.. దేశ రాజకీయాల్లో భద్రతపై దశాబ్దాలుగా ఉన్న భరోసాను తునాతునకలు చేసింది. 1981లో రోనాల్డ్ రీగన్‌పై హత్యాయత్నం తర్వాత అమెరికా అధ్యక్షుడు కానీ అధ్యక్ష అభ్యర్థిని గానీ లక్ష్యంగా చేసుకున్న సందర్భమేదీ లేదు. తాజా దాడితో.. అమెరికా సీక్రెట్ సర్వీస్‌లో లోపాలు బహిర్గతమయ్యాయి. ముఖ్యంగా మాజీ అధ్యక్షుల భద్రతా ప్రమాణాలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**రక్షణ ఇలా ఉండాలి..**

అమెరికా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు వారి కుటుంబ సభ్యులతోపాటు, అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రక్షణ కల్పించే బాధ్యత 'యునైటెడ్ స్టేట్స్ సీక్రెట్ సర్వీస్'ది. ఇది సుశిక్షిత భద్రతా విభాగం. ప్రస్తుత అధ్యక్షుడితో పోలిస్తే మాజీకి భద్రత ఒకింత తక్కువగానే ఉంటుంది. అయినా పటిష్ఠంగానే ఉంటుంది. తాజా మాజీ అధ్యక్షుడికి దాదాపు 75 మంది సిబ్బంది 24 గంటల పాటు రక్షణగా ఉంటారు. ఆయన సందర్శించే ప్రదేశాలను సీక్రెట్ సర్వీస్ అధికారులు ముందే క్షుణ్నంగా తనిఖీ చేయాలి. మాజీ అధ్యక్షుడికి సమీపంలోకి వచ్చేవారి పూర్వాపరాలను ఆరా తీయాలి. జాగిలాలను మోహరించాలి.

సీక్రెట్ సర్వీస్‌లో క్లోజ్డ్ ప్రొటెక్షన్ బృందం ఉంటుంది. అవసరమైతే వీరు తమ శరీరాన్ని కవచంగా ఉపయోగించి వీఐపీని రక్షిస్తారు. వీరికితోడు కౌంటర్ అసాల్ట్ బృందం ఉంటుంది. దీని సంకేత నామం 'హాక్ ఐ'. సమీపంలో దాడికి పాల్పడే వారిని హతమార్చడం దీని ప్రధాన విధి. అలాగే కౌంటర్ స్నైపర్ బృందం కూడా ఉంటుంది. దీని సంకేత నామం 'హెర్క్యులస్'. ఈ బృందం సభ్యులు.. దూరంగా మాటువేసి ఉండే స్నైపర్లను మట్టుబెడతారు. వీరి వద్ద శక్తిమంతమైన బైనాక్యులర్స్, స్నైపర్ రైఫిళ్లు ఉంటాయి. వీరు సభా వేదికకు సమీపంలోని ఎత్తయిన భవనాలపై మోహరిస్తారు.

**అలసత్వం..**

జార్జ్ డబ్ల్యూ బుష్ వంటి ఇతర మాజీ అధ్యక్షులతో పోలిస్తే ట్రంప్.. ప్రజాజీవితంలో చురుగ్గానే ఉన్నారు. దీనికితోడు.. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలోకి దిగబోతున్నారు. అందువల్ల ట్రంప్ భద్రతా అవసరాలు వివరాలు 2 పేజీలో

# మరో మహానగరంగా మహేశ్వరం



**ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**
**లష్కర్‌గూడ సభలో గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచం' కిట్ల పంపిణీ**

గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచం' కిట్లను అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరాన్ని న్యూయార్క్‌తో పోటీపడేలా సరికొత్త నగరంగా నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సైబరాబాద్‌ను నగరంగా అభివృద్ధిచేసినట్టే మహేశ్వరాన్ని తీర్చిదిద్దుతామన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ నిర్మాణంతో రంగారెడ్డి జిల్లాలో భూముల విలువ పెరిగిందన్నారు. త్వరలోనే హయత్‌నగర్ వరకు మెట్రో రైలును విస్తరించనున్నామని, హయత్‌నగర్‌లో మెట్రో ఎక్కితే నేరుగా ఎయిర్‌పోర్టుకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామంలో ఆదివారం గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచం' రక్షణ కిట్ల పంపిణీని సీఎం ప్రారంభించారు. కవచం ధరించి చెట్లెక్కిన గీత కార్మికులతో ఆయన నేరుగా మాట్లాడారు. గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేశారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కాటమయ్యకు పూజలు చేసిన అనంతరం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**గౌడన్నలు పౌరుషానికి మారుపేరు..**

"పౌరుషానికి, పోరాటానికి గౌడన్నలు మారుపేరు. కులవృత్తులకు చేయూత అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులవృత్తులను బలోపేతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కుల, చేతివృత్తిదారులు తమ పిల్లలను వృత్తికే అంకితం చేయకుండా బాగా వివరాలు 2 పేజీలో

# త్వరలో మరో డీఎస్సీ

## 5-6 వేల ఉద్యోగాలతో త్వరలో నోటిఫికేషన్




**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం త్వరలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. నిరుద్యోగులు ప్రస్తుత డీఎస్సీ పరీక్షలకు బాగా సిద్ధమై 11 వేల ఉపాధ్యాయ పోస్టులను పొందాలని, ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే మరో నోటిఫికేషన్ జారీచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పీసీసీ అధికార ప్రతినిధి లోకేశ్ యాదవ్, గిడ్డంగులు, విత్తనాభివృద్ధి సంస్థల ఛైర్మన్లు నాగేశ్వరరావు, అన్వేష్‌రెడ్డిలతో కలిసి గాంధీభవన్‌లో భట్టి మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుతం పరీక్షలు జరగబోతున్న డీఎస్సీ నోటిఫికేషన్‌కు స్పందించి 2.79 లక్షల మంది దరఖాస్తు వివరాలు 2 పేజీలో

# రేవంత్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలిస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామంటూ కాంగ్రెస్ గద్దెనెక్కిందని విమర్శించారు. విద్యార్థుల విషయంలో ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదని, విద్యార్థులు, నిరుద్యోగులకు అండగా నిలుస్తామని చెప్పారు. ఇది రాజకీయ పార్టీల సమస్య కాదని, లక్షల మంది నిరుద్యోగులకు సంబంధించినదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దీనిపై క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అశోక్‌నగర్, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులను ఈడ్చుకెళ్తున్నారని, ఇది నిజం కాదా? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఉద్యోగాలపైనా, జాబ్ క్యాలెండర్‌పైనా శ్వేతపత్రం విడుదల చేయాలని, లేదంటే సమస్యపై అసెంబ్లీలోనూ గొంతెత్తడమే కాకుండా వివరాలు 2 పేజీలో



# కాళేశ్వరం'పై విచారణకు హాజరవ్వండి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

సోమ, మంగళవారాల్లో హాజరు కావాలని సమాచారం అందించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు నీటిపారుదల, ఆర్థిక శాఖలలో కీలక విధులు నిర్వహించిన వారిని పిలిచినట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యదర్శి స్మితా సభర్వాల్, ఇటీవల వరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారిగా పనిచేసి రిలీవ్ అయిన వికాస్‌రాజ్‌లకు కమిషన్ సమాచారం అందించినట్లు తెలిసింది. అలాగే పదవీ విరమణ చేసిన ఐఏఎస్‌లలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన రజత్‌కుమార్, ఎస్కే జోషి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన నాగిరెడ్డిలను హాజరుకావాలని పిలిచారు. వివరాలు 2 పేజీలో

# భద్రతా లోపం బట్టబయలు!

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

రక్షణ ఇలా ఉండాలి..

అమెరికా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు వారి కుటుంబ సభ్యులతోపాటు, అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రక్షణ కల్పించే బాధ్యత 'యునైటెడ్ స్టేట్స్ సీక్రెట్ సర్వీస్'ది. ఇది సుశిక్షిత భద్రతా విభాగం. ప్రస్తుత అధ్యక్షుడితో పోలిస్తే మాజీకి భద్రత ఒకింత తక్కువగానే ఉంటుంది. అయినా పటిష్ఠంగానే ఉంటుంది. తాజా మాజీ అధ్యక్షుడికి దాదాపు 75 మంది సిబ్బంది 24 గంటల పాటు రక్షణగా ఉంటారు. ఆయన సందర్శించే ప్రదేశాలను సీక్రెట్ సర్వీస్ అధికారులు ముందే క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. మాజీ అధ్యక్షుడికి సమీపంలోకి వచ్చేవారి పూర్వాపరాలను ఆరా తీయాలి. జాగిలాలను మోహరించాలి.

సీక్రెట్ సర్వీస్‌లో క్లోజ్ ప్రొటెక్షన్ బృందం ఉంటుంది. అవసరమైతే వీరు తమ శరీరాన్ని కవచంగా ఉపయోగించి వీఐపీని రక్షిస్తారు. వీరికితోడు కౌంటర్ అసాల్ట్ బృందం ఉంటుంది. దీని సంకేత నామం 'హాక్ ఐ'. సమీపంలో దాడికి పాల్పడే వారిని హతమార్చడం దీని ప్రధాన విధి. అలాగే కౌంటర్ స్నైపర్ బృందం కూడా ఉంటుంది. దీని సంకేత నామం 'హెర్క్యులస్'. ఈ బృందం సభ్యులు.. దూరంగా మాటువేసి ఉండే స్నైపర్లను మట్టుబెడతారు. వీరి వద్ద శక్తిమంతమైన బైనాక్యులర్స్, స్నైపర్ రైఫిళ్లు ఉంటాయి. వీరు సభా వేదికకు సమీపంలోని ఎత్తయిన భవనాలపై మోహరిస్తారు.

అలసత్వం..

జార్జ్ డబ్ల్యూ బుష్ వంటి ఇతర మాజీ అధ్యక్షులతో పోలిస్తే ట్రంప్.. ప్రజాజీవితంలో చురుగ్గానే ఉన్నారు. దీనికితోడు.. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలోకి దిగబోతున్నారు. అందువల్ల ట్రంప్ భద్రతా అవసరాలు చాలా సంక్లిష్టం. ఆ మేరకు ఆయనకు రక్షణ కల్పించడంలేదని తాజా ఉదంతం చెబుతోంది. ట్రంప్‌నకు సీక్రెట్ సర్వీస్ భద్రతను పెంచాలని పదేపదే కోరినట్లు ఫ్లోరిడా కాంగ్రెస్ సభ్యుడు మైక్ వాల్జ్ తెలిపారు. అయితే సీక్రెట్ సర్వీస్‌ను పర్యవేక్షించే అంతర్గత భద్రతా విభాగం సెక్రటరీ అలెజాంద్రో మేయర్కాస్ ఇందుకు నిరాకరించారని ఆరోపించారు.

ముందే హెచ్చరించినా..

పెన్సిల్వేనియా ఎన్నికల ర్యాలీ వద్ద రైఫిల్‌తో ఒక వ్యక్తి సమీపంలోని భవనం పైకప్పు మీదకు ఎగబాకడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు.. పోలీసులు, సీక్రెట్ సర్వీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అయినా సకాలంలో స్పందనలేదు. పైకప్పు మీదకు చేరిన దుండగుడు కొద్దిసేపు అక్కడే ఉన్నాడు. మరోవైపు.. ట్రంప్ ప్రసంగం కొనసాగుతూనే ఉంది. భద్రతా సిబ్బంది ఆయనను వేదిక నుంచి సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లలేదు. తాము అప్రమత్తం చేసిన 3-4 నిమిషాల తర్వాత దుండగుడు కాల్పులు మొదలుపెట్టాడని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు.

అంత దగ్గరకు ఎలా వచ్చాడు?

ట్రంప్‌పై దాడిచేసిన దుండగుడు.. వేదికకు దాదాపు 150 మీటర్ల దూరం నుంచే కాల్పులు జరిపాడు. రైఫిల్‌కు సంబంధించిన పూర్తి కిట్‌తో అతడు అంత దగ్గరగా ఎలా రాగలిగాడన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అతడు ఉపయోగించిన ఏఆర్-15 తుపాకీకి 400 మీటర్ల దూరంలోని లక్ష్యాలను ప్రభావవంతంగా ఛేదించే సామర్థ్యం ఉంది. అంటే.. 'ప్రమాదకరమైన దూరం' నుంచే దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడన్నమాట! రెప్పపాటు కాలంలో ట్రంప్ తల పక్కకు తిప్పకపోతే.. తూటా నేరుగా ఆయన తలలోకి దూసుకెళ్లి ఉండేది. సమీపంలోని అన్ని భవనాలపై కౌంటర్ స్నైపర్ బృందాలు ఎందుకు మోహరించలేదన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

నలువైపులా కనిపించేలా..

ఎన్నికల ర్యాలీలో ట్రంప్‌ను నలువైపులా (360 డిగ్రీలు) ఎలాంటి రక్షణ లేకుండా.. జనానికి కనిపించేలా వదిలేశారని భద్రతా నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దుండగుడు సులువుగా దాడి చేయగలిగాడని విశ్లేషిస్తున్నారు.

వేదికకు దగ్గరగా..

వేదికకు చాలా దగ్గరవరకూ ప్రజలను అనుమతించడంపై కూడా భద్రతా నిపుణులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. భారత ప్రధాన మంత్రి సభల్లో.. వేదికకు చుట్టుపక్కల 50-100 మీటర్ల దూరంలోకి జనాన్ని అనుమతించరు. ఆ ప్రాంతంలో పటిష్ఠ బారికేడ్లు ఏర్పాటు చేస్తారు. వేదిక వద్ద 200 చదరపు మీటర్ల భాగాన్ని ఎస్పీజీ పూర్తిగా జల్లెడ పడుతుంది. ట్రంప్ సభ వద్ద ఇలాంటి ఏర్పాట్లేమీ కనిపించలేదు.

తల కనిపించేలా..

దాడి తర్వాత సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు.. ట్రంప్‌ను చుట్టుముట్టి, ఆయనకు రక్షణగా నిలిచారు. ప్రాణాలను పణంగా పెట్టి ఆయనను రక్షించేందుకు ప్రయత్నించారు. అయితే, వేదిక నుంచి వాహనంలోకి తీసుకెళ్లే సమయంలో ఆయన తల భాగం కనిపించేలా చేశారు. పొడవుగా ఉన్న పురుష అధికారులు ఆయనకు వెనుక భాగం నుంచి రక్షణ కల్పించగా.. ఎత్తు తక్కువగా ఉన్న ఓ మహిళా అధికారి.. ముందు భాగం నుంచి రక్షణ కల్పించడమే ఇందుకు కారణం. ట్రంప్ తల బయటకు కనిపించేలా చేయడం చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో మరికొంతమంది దుండగులు ఉంటే ట్రంప్‌నకు ప్రాణహాని జరిగి ఉండేది. కాల్పుల సమయంలో వీఐపీని రక్షించడానికి బ్రీఫ్‌కేస్ తరహా ప్రత్యేక తూటా రక్షణ కవచాలు ట్రంప్ భద్రతా సిబ్బంది వద్ద ఉన్నట్లు కనిపించలేదు. ఇలాంటి దాడి జరగదన్న భరోసాతో వారు అలసత్వం ప్రదర్శించినట్లు కనపడుతోందని బట్లర్ కౌంటీ జిల్లా అటార్నీ రిచర్డ్ గోల్డింగర్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# మరో మహానగరంగా మహేశ్వరం

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

గౌడన్నలు పౌరుషానికి మారుపేరు..

"పౌరుషానికి, పోరాటానికి గౌడన్నలు మారుపేరు. కులవృత్తులకు చేయూత అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులవృత్తులను బలోపేతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కుల, చేతివృత్తిదారులు తమ పిల్లలను వృత్తికే అంకితం చేయకుండా బాగా చదివించాలి. గత ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించని రూ.7.90 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేస్తాం. తాటిచెట్ల పైనుంచి గీత కార్మికులు కిందపడి ప్రాణాలు కోల్పోకుండా.. వారి రక్షణ కోసం రూపుదిద్దుకున్న 'కాటమయ్య రక్షణ కవచం'.. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలోతు పూర్ణ ఆలోచన. ఈ కవచాన్ని రూపొందించిన బృందానికి అభినందనలు.

రాచకొండలో ఫిల్మ్‌సిటీ అభివృద్ధికి ప్రణాళికలు

రంగారెడ్డి జిల్లాలో ఎకరం రూ.100 కోట్లు పలికే భూములున్నాయి. రీజనల్ రింగ్ రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్)ను 350 కిలోమీటర్ల మేర తెలంగాణకు వడ్డాణంలా నిర్మించడంతోపాటు రేడియల్ రహదారులను అభివృద్ధి చేస్తాం. 25 వేల ఎకరాల్లో కాలుష్యానికి అవకాశం లేని పరిశ్రమలతోపాటు మెడికల్ హబ్, విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు మంత్రి శ్రీధర్‌బాబు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే రామోజీ ఫిల్మ్‌సిటీ సినిమాల చిత్రీకరణకు ఎంతో ఉపయోగపడుతోంది. మేము అభివృద్ధి చేయబోయే రాచకొండ ఫిల్మ్‌సిటీలో ముంబయి తదితర ప్రాంతాల సినీ పరిశ్రమ తరలివచ్చేలా చేస్తాం. ఊటీని తలపించేలా ఉండే రాచకొండ ప్రాంతం సినీ పరిశ్రమకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా గత ప్రభుత్వం చేసిన అప్పుల చీటీలే కనిపిస్తున్నాయి. ఏడాదికి రూ.72 వేల కోట్లు వడ్డీలే చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. పరీక్షల వాయిదాపై విజ్ఞప్తులు వినేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధంగా ఉన్నారు. రోడ్డెక్కే అవసరం లేకుండా సమస్యను పరిష్కరించే బాధ్యత మా ప్రభుత్వానిదే" అని రేవంత్‌రెడ్డి అన్నారు. సభకు ముందు గీత కార్మికులతో సీఎం ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రోజుకు 15 చెట్లు గీస్తే 45 లీటర్ల కల్లు వస్తుందని ఓ కార్మికుడు చెప్పగా.. నీళ్లు ఏమైనా కలుపుతున్నారా అంటూ చమత్కరించారు. గ్రామాల్లో ఐదేసి ఎకరాలు కేటాయించి.. తాటివనాలు పెంచాలని, ద్విచక్ర వాహనాలివ్వాలని, వృత్తి లేని సమయంలో ఆర్థికంగా ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు. సభలో సీఎం ప్రసంగిస్తున్న సమయంలో కొందరు మహిళలు సమస్యలపై నినాదాలు చేయగా 'మీ వద్దకే ఎమ్మెల్యే, ఎంపీని పంపుతాన'ని ఆయన పేర్కొనడంతో వారి వద్దకు ప్రజాప్రతినిధులు వెళ్లారు.

తాటి, ఈత ఉత్పత్తులకు పరిశ్రమలు: శ్రీధర్‌బాబు

సభలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. తాటి, ఈత చెట్ల ద్వారా వచ్చే 80 రకాల ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలతో పాటు ఇతర కర్మాగారాలు పెద్దఎత్తున ఏర్పాటు చేస్తామన్నారు. వృత్తిదారుల పిల్లలకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నీరా తదితర తాటి ఉత్పత్తుల విక్రయాలకు చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించి ఎక్స్‌గ్రేషియా బకాయిలు విడుదల చేయాలన్నారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తాటి, ఈత వనాల పెంపకంతో పాటు కార్పొరేషన్ ద్వారా గీత కార్మికులకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, యెగ్గె మల్లేశం, ఏవీఎన్ రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాస్కీగౌడ్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# తెరుచుకున్న రత్న భాండాగారం

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఆభరణాలను తరలించడానికి శ్రీక్షేత్రానికి తీసుకువచ్చిన పెట్టెలు

దేశమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న విశ్వప్రసిద్ధ పూరీ శ్రీక్షేత్రం రత్న భాండాగారం తలుపులను 46 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత.. ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు తెరిచారు. జగన్నాథుని వెలకట్టలేని సంపద ఉన్న మూడో రహస్య గది తలుపులు.. అక్కడున్న మూడు తాళం చెవులతోనూ తెరుచుకోలేదు. దీంతో మేజిస్ట్రేట్ సమక్షంలో తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ అధ్యక్షతన శ్రీక్షేత్ర పాలనాధికారి అరవింద పాఢి, పూరీ కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వయిన్, మరో 8 మంది ఇతర ప్రతినిధులు భాండాగారం లోపలికి వెళ్లారు.

శ్రీక్షేత్రానికి చేరుకున్న ఆభరణాల పెట్టెలు

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా..

ఉదయం 11 మంది ప్రతినిధులు ముందుగా జగన్నాథ దర్శనం చేసుకున్నారు. విమలాదేవి, మహాలక్ష్మి ఆలయాల్లో పూజలు చేశాక.. మధ్యాహ్నం 1.28 గంటలకు శుభముహూర్తంలో భాండాగారంలోని తొలి రెండు గదులు తెరిపించారు. పురుషోత్తముని నిత్యసేవలు, పండగలు, యాత్రలకు వినియోగించే ఆభరణాలను స్వామి గర్భగుడికి సమీపంలో ఉన్న చంగడా గోపురంలో భద్రపరిచారు. లోపల ఇత్తడి పూత ఉన్న ఆరు కొత్త చెక్కపెట్టెల్లో మొదటి రెండు గదుల్లోని ఆభరణాలను బయటకు తీసుకొచ్చారు. అవన్నీ టేకుతో చేసినవి. వాటి పొడవు 4.5 అడుగులు, ఎత్తు 2.5 అడుగులు, వెడల్పు 2.5 అడుగుల చొప్పున ఉంది. ఇలాంటివి మొత్తం 15 పెట్టెలు చేయాలని ఈ నెల 12న తమకు అధికారులు చెప్పారని, 48 గంటల్లో ఆరు పెట్టెలు చేశామని వాటిని రూపొందించిన కార్మికుల్లో ఒకరు తెలిపారు.

తర్వాత రహస్య మందిరాన్ని తెరిచి లోపలి పరిస్థితి పరిశీలించారు. కర్రపెట్టెలు, పురాతన కాలం నాటి అల్మారాల్లో ఉన్న స్వామి సంపద గమనించారు. అప్పటికే సమయం మించిపోవడంతో రహస్య గదిలోని ఆభరణాల తరలింపు సాధ్యం కాదని, మళ్లీ మేజిస్ట్రేట్ సమక్షంలో గదులకు సీల్ చేసి, సాయంత్రం 5.20 గంటలకు వెలుపలకు వచ్చారు. మూడో రహస్య గదిని చివరిసారిగా 1978లో తెరిచారు. మళ్లీ 46 సంవత్సరాల తర్వాత ఇప్పుడే తెరిచారు. 2018లో కూడా ఒడిశా హైకోర్టు ఆదేశాలతో దీన్ని తెరిచే ప్రయత్నం చేసినా, తాళాలు కనపడకపోవడంతో అప్పుడు ఆపేశారు.

మళ్లీ తేదీ నిర్ణయిస్తాం

అనంతరం జస్టిస్ రథ్, పాలనాధికారి అరవింద పాఢి విలేకర్లతో మాట్లాడుతూ.. "ప్రభుత్వ మార్గదర్శకాలు, అధ్యయన సంఘం సూచనల మేరకు రహస్య గదిని తెరిపించి పరిస్థితి సమీక్షించాం. భాండాగారం లోపల తేమ ఉంది. వాన నీరు చిమ్మిన గుర్తులు ఉన్నాయి. సంపద నిక్షిప్తమై ఉన్న పెట్టెలు, అల్మారాలు చూశాం. వాటిని తెరవడానికి, మరో గదికి తరలించడానికి ఎక్కువ సమయం పడుతుంది. అప్పటికే చీకటి పడటంతో గదికి సీల్ చేయించాం. తొలి రెండు గదుల్లో ఆభరణాల తరలింపునకే ఎక్కువ సమయం పట్టింది. రహస్య గదిలోని సంపదను గర్భగుడికి చేరువలోని పూలగదికి తరలించిన తర్వాత పురావస్తుశాఖ భాండాగారం మరమ్మతులను చేపడుతుంది. ఈ పనులు పూర్తయ్యాక ఆభరణాలను మళ్లీ భాండాగారానికి తెచ్చి లెక్కిస్తాం. నిబంధన ప్రకారం తొలిరోజు కార్యక్రమం చేపట్టాం. మళ్లీ భాండాగారం తెరవడానికి శ్రీక్షేత్ర పాలకవర్గం తేదీ నిర్ణయిస్తుంది. సోమవారం జగన్నాథుని బహుడా యాత్ర, 17న సున్నాభెషో వేడుకలు జరుగుతాయి. మరో తేదీ నిర్ణయించి భాండాగారం తలుపులు తెరిచి సంపద స్ట్రాంగ్‌రూంకు తరలిస్తాం. తాత్కాలికంగా శ్రీక్షేత్రంలో ఏర్పాటుచేసిన రెండు స్ట్రాంగ్ రూంలకు సీసీ కెమెరాలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. మరమ్మతులు, సంపద లెక్కింపునకు ఎన్నాళ్లు పడుతుందన్నదీ ఇప్పుడే చెప్పలేము. ఈ ప్రక్రియ వల్ల పురుషోత్తముని సేవలు, భక్తుల దర్శనాలకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశాం" అని వివరించారు.

భద్రతతో లోనికి..

11 మంది సభ్యులు భాండాగారం తెరవడానికి వెళ్లినప్పుడు హైమాస్ట్ దీపాలు, ఆక్సిజన్ మాస్కులు లోపలికి తీసుకెళ్లారు. పాములు ఉంటాయన్న అనుమానాలు ఉండటంతో స్నేక్ హెల్ప్‌లైన్ బృందం, విపత్తు సేవల్లో పాల్గొనే ఓడ్రాఫ్ జవాన్లను ఆలయం వెలుపల సిద్ధంగా ఉంచారు.

ముందడుగు పడింది: సీఎంఓ

'పూరీ జగన్నాథుడి కోరిక, ఒడియా ప్రజల కోరిక మేరకు ముందడుగు పడేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇంతకుముందు మా కోరిక మేరకు జగన్నాథుడి ఆలయ నాలుగు తలుపులూ తెరిచారు. ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత రత్న భాండాగారాన్నీ తెరిచారు' అని ఒడిశా సీఎంఓ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

# త్వరలో మరో డీఎస్సీ

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి


వీరికి ఏవైనా సమస్యలు ఎదురైతే పరిష్కారానికి 24 గంటలూ అందుబాటులో ఉండేలా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశాం. ఈనెల 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు నిర్వహిస్తాం. పాఠశాలలపై మేం లోతుగా అధ్యయనం చేయగా ప్రస్తుతం వెలువరించిన 11వేల పోస్టులు భర్తీ అయిన తర్వాత కూడా మరో ఐదు వేల ఖాళీలు ఉంటాయని తేలింది. వీటితోపాటు సమీప భవిష్యత్తులో ఏర్పడే మరికొన్ని ఖాళీలను కలిపి మరో డీఎస్సీ నిర్వహిస్తాం. నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా ప్రభుత్వం తరచూ డీఎస్సీ నోటిఫికేషన్‌లు జారీచేస్తూనే ఉంటుంది.

తెలంగాణ బిడ్డలు జీవితాల్లో స్థిరపడాలనేదే మా ఆశ

ఇటీవల రాష్ట్రంలో 19 వేల మందికిపైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. ఏ చిన్న ఇబ్బంది లేకుండా 34 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాం. జాబ్ క్యాలెండర్ విడుదల ప్రక్రియను వేగవంతం చేశాం. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో గ్రూప్ 1, గ్రూప్ 2, డీఎస్సీ ఉద్యోగాలనే భర్తీ చేయలేదు. అప్పట్లో సీఎల్పీ నేతగా నేను పలుమార్లు ప్రభుత్వాన్ని అసెంబ్లీలో డిమాండ్ చేయగా నిరుద్యోగులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. చివరికి అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్‌లు ఇస్తే పరీక్ష పేపర్ లీకయింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గ్రూప్ 1 ప్రిలిమ్స్‌ను విజయవంతంగా నిర్వహించాం. గత ప్రభుత్వం గ్రూప్-2 పరీక్షను మూడుసార్లు వాయిదా వేసింది. మేం వచ్చే నెలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. గ్రూప్-3 పరీక్షలు వచ్చే నవంబరులో నిర్వహించేందుకు తేదీలు ఖరారు చేశాం. తెలంగాణ బిడ్డలు జీవితాల్లో స్థిరపడాలనేదే మా ప్రభుత్వం ఆశ. డీఎస్సీ పరీక్షలు బాగా రాసి ఉపాధ్యాయులుగా ఎంపికై ప్రభుత్వ పాఠశాలల్లోని పేద బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పాలనేది మా ప్రభుత్వం కోరిక" అని ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 15,2024

# గర్భిణీ ప్రాణం కాపాడిన ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
బెజ్జూర్ మండలం సడమేక లక్ష్మీ అనే ఎనిమిది నెలల గర్భవతి గిరిజన మహిళకు నాలుగు గ్రాములు రక్తం మాత్రమే ఉన్నట్లుగా స్థానిక వైద్యులు తెలిపినారు. హుటాహుటిన ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ సల్మాన్ ఖాన్ ఆసుపత్రికి చేరుకొని గర్భవతి మహిళ రెండు బాటిల్ల రక్తం అవసరం ఉండగా సహచరులతో ఒక బాటల్ ను సమకూర్చి మరొకటి తాను ఇచ్చారు.

# పార్థివ దేహానికి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
బెజ్జూర్ మండలం ఇప్పలగూడ గ్రామానికి చెందిన కొడప సిద్ధయ్య అనారోగ్యంతో శనివారం మంచిర్యాల ఆసుపత్రిలో పరమపదించిన విషయాన్ని ఆదివారం తెలుసుకున్న సిర్పూర్ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప ఇప్పలగూడ గ్రామానికి వెళ్లి సిద్దయ్య పార్టీవ దేహానికి నివాళి అర్పించినారు. వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆ భగవంతుడు వారిని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలిపారు.

# ఘనంగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి జన్మదిన వేడుకలు...

## డిసిసి జనరల్ సెక్రటరీ బంగ్లా రవీందర్ రెడ్డి..





అక్షర విజేత జడ్చర్ల..
పిలిస్తే పలికే నేత నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని వారి నివాసంలో అభిమానులు కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారికి పూలే బొకే అందజేసి శు భకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు బాగుండాలని అదే విధంగా వారి సేవలు ప్రజలకు ఎల్లవేళలా అందాలన్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోట్ల రాజేష్ , నిల్యా నాయక్ , మైనోదిన్ , శివరాములు , జంగన్న , రాజు , రామచంద్రయ్య , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ తో భార్య రాసలీలలు

## రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న భర్త ..

అక్షర విజేత ఖమ్మం
ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రాంబాబు పండంటి కాపురంలో చిచ్చు పెట్టాడు. ఓ కేసు విషయంలో కోర్టు చుట్టూ తిరుగుతూ ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయిన కుటుంబానికి సాయం చేస్తున్నట్లు **నమ్మించి ఇల్లాలిపై కన్నేశాడు.**
చెల్లీ.. బుజ్జీ అంటూ వరుస కలిపి మాయమాటలతో దగ్గరై చివరికి అనుకున్నంత పనిచేశాడు. ప్రస్తుతం ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమవగా వివరాలు ఇలా ఉన్నాయి.

**ఆర్థిక సమస్యలు తీరుతాయని..**
ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాంబ్ స్క్వాడ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు రాంబాబు. అయితే ఓకేసు నిమిత్తం కోర్టుకు వచ్చిన త్రివేణితో సన్నిహితంగా మెదులుతూ స్నేహం పెంచుకున్నాడు.
అనంతరం వెస్టేజ్ మార్కెటింగ్ లో చేరితే ఆర్థిక సమస్యలు తీరుతాయని పలుమార్లు త్రివేణిని తనవెంట తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే త్రివేణిని శారీరకంగ లొంగదీసుకుని కోరికలు తీర్చుకున్నాడు.
అయితే కొద్ది రోజులకు త్రివేణి, రాంబాబుల వ్యవహారంలో అనుమానం వచ్చిన త్రివేణి భర్త నాగేంద్రబాబు.. ఒకరోజు వారిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాడు.అయితే నాగేంద్రబాబుపై దాడి చేసేందుకు




రాంబాబు, త్రివేణిలు ప్రయత్నించారు.
ప్రేమించి కూలాంతర వివాహం చేసుకున్న నాగేంద్రబాబు..
అయితే వారినుంచి తప్పించుకున్న నాగేంద్రబాబు కానిస్టేబుల్ రాంబాబుపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం సీపీ సునీల్ దత్ ను కలిసి వేడుకున్నాడు.
త్రివేణి వద్ద ఉన్న మొబైల్ ఫోన్లో ఇద్దరూ ఏకాంతంగా ఉన్న వీడియోలను అధికారులకు చూపించాడు. దీంతో కానిస్టేబుల్ రాంబాబుతోపాటు త్రివేణిపై ఖానాపురం పోలీసులు కేసునమోదు చేశారు.

# జిల్లా ప్రజలు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు ఐపీఎస్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ఎగువ ప్రాంతంలో ఉధృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులలో వరద నీరు విపరీతంగా చేరడం జరుగుతుంది. ఇదే విధంగా వరద కొనసాగితే మన జిల్లాలో ఉన్నటువంటి ఆడా ప్రాజెక్టు యొక్క గేట్లను ఏ క్షణమైనా ఎత్తే అవకాశం ఉన్నందున దిగువన ఉన్న ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ తెలియజేశారు జిల్లా ప్రజలు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేశారు అదేవిదంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేశారు.భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలని మరియు జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.
౽ ప్రజలు వాగులు పొంగే రహదారుల్లో ప్రయాణాలు మానుకోవాలని , రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావొద్దని,ఆయా ప్రాంతాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని ప్రాణహిత నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గరకు ఈతలకు వెళ్ళరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి వెళ్లరాదని ఎస్పీ సూచించారు గ్రామాలలో చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని, వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్, లైవ్ జాకెట్స్ వెంట ఉంచుకోవాలని ఎలాంటి ప్రమాదం ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ పోలీసు అధికారులకు



సిబ్బందికి సూచించారు జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా , రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్ లను, మరియు ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు వర్షాలలో విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం ఉందని జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా వారిని జాగృతం చేయాలని ,అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. బారి వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్- 100 కు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని జిల్లా ఎస్పీ తెలిపారు

# రహదారుల పైనే అక్రమ నిర్మాణాలు

**పట్టించుకోని మునిసిపల్ అధికారులు**

**కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు**

**21 వార్డు బేతేలు నగర్ లో రోడ్ ఆక్రమించి నిర్మాణం**

**అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 21 వ వార్డు బేతేల్ నగర్ లో కొందరు అంతర్గత రహదారులు ఆక్రమించి యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రహదారిపైనే నిర్మాణాలు చేపడుతుండడంతో 50 ఫీట్లు ఉన్న రోడ్లు అక్రమ నిర్మాణాల వల్ల ఇరుకుగా మారి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొందరైతే రహదారి స్థలం పైనే మెట్లు నిర్మించగా మరికొందరు ర్యాంపులు మొక్కల పెంపకానికి ఎత్తు అయిన గోడలు కడుతున్నారు. డైట్ కాలేజ్ వెనకాల 21 వ వార్డు బెతేల్ నగర్ లో ఒకరు సెట్ బ్యాక్ లేకుండానే ఇల్లు నిర్మించుకున్నారు అంతేకాకుండా మున్సిపల్ రహదారిని కూడా కబ్జా చేసి సెట్టర్ నిర్మాణ పనులు చేపట్టారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లోనే జరుగుతున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**
వాస్తవంగా కొత్త భవనాలు నిర్మిస్తే మాస్టర్ ప్లాన్ ప్రకారం కొంతమేర రోడ్డు వైపు స్థలాన్ని వదలాల్సి ఉంటుంది. అనుమతి తీసుకున్న భవనాలకు అనుమతి పత్రంలోనే సెట్ బ్యాక్ ఎంత వదలాలి అనే విషయం స్పష్టంగా ఉంటుంది. పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణాలు పూర్తయి వరకు పట్టించుకోకపోవడంతో ఆయా ప్రాంత వాసులకు రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయి.



**ముడుపుల కోసమేనా మౌనం?**
వికారాబాద్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు మౌనం వహించేది కేవలం ముడుపుల కోసమేనా అని పట్టణ ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతగా రోడ్ల ఆక్రమణ చేసి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారంటే ఎంత పెద్ద మొత్తంలో ముడుపులు ముడుతున్నాయి అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు. ముడుపుల కోసం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయకి గండి కొట్టడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాయకుండా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 21 వ వార్డు బేతేలు ప్రార్థన మందిరం ముందు 50 ఫీట్ల రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టిన నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేసి అక్రమ నిర్మాణం చేపట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బేతేలు నగర్ కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

విజేత
సోమవారం జూలై 15,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


# అక్రమంగా నా పంట పొలాన్ని ట్రాక్టర్ తో దున్ని నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోండి - రైతులు తిమ్మమ్మ - నడిమింటి తిరుమలేష్

అక్షర విజేత మల్దకల్

అక్రమంగా దున్నిన పంట పొలాన్ని పరిశీలించిన మల్దకల్ పోలీసులు

జోగులాంబ గద్వాల జిల్లా:మల్దకల్ మండల కేంద్రంలో ఎల్కూరుకు వెళ్లే దారిలో ఉన్న కురువ తిమ్మమ్మ కు మరియు తిమ్మమ్మ భర్త నడిమింటి తిరుమలేష్ కు సంబంధించిన భూమిలో సీడ్ పంట వేసుకున్నారు. అయితే ఇట్టి సీడ్ పత్తి పంట పొలాన్ని శనివారం మధ్య రాత్రి తెల్లవారితే ఆదివారం నడిమింటి పెద్ద మల్లన్న, నరసింహులు, రామ్ కుమార్, జయరాం రామ్, నర్సింహులు అనే ఈ వ్యక్తులు అక్రమంగా భూమి పైకి వచ్చి పంట భూమిని మధ్యరాత్రి ట్రాక్టర్ తో దున్నడం జరిగిందంటూ, ఇట్టి పంట పొలాన్ని దున్నిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్దకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పులు చేసుకొని సీడ్ పత్తి పంటను వేసుకుంటే రాత్రికి రాత్రే పంటను దున్ని నష్టం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు బాధితులు. ఇట్టి విషయం పై ఫిర్యాదు అందడంతో మల్దకల్ పోలీసులు పంట పొలం దగ్గరికి వెళ్లి విచారణ చేపట్టారు. విచారణ చేసిన దానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తిమ్మమ్మ తిరుమలేష్ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి మా పక్కన ఉన్న పంట పొలం వారు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మా యొక్క సీడ్ పత్తి పంటను నాశనం చేసిన వారిపై చర్యలు చేపట్టి న్యాయం చేయాలని ఇట్టి విషయంపై జిల్లా పోలీసు అధికారులు చర్యలు చేపట్టి నాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇట్టి విషయంపై గత కొన్ని రోజుల క్రిందట జిల్లా ఎస్పీ కు, పోలీసు అధికారులకు



కంప్లైంట్ చెయ్యగా ఇట్టి విషయంపై ఇద్దరూ కూడా భూమి సర్వే చేసుకుని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు కాకుండా చూసుకోవాలని పోలీస్ అధికారులు సూచించినప్పటికీ మరల రాత్రికి రాత్రి పంట పొలాన్ని నాశనం చేయడం దౌర్జన్యానికి పాల్పడడం జరుగుతుందని జిల్లా పోలీసు అధికారులు ఇట్టి విషయంపై చర్యలు చేపట్టి అక్రమంగా భూమిని దున్ని న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.

# బిషప్ డాక్టర్ జె సుదర్శనంను సన్మానించిన పెనుయేలు సంఘం

మునగాల, జూలై 14( అక్షర విజేత): గత శుక్రవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సమావేశంలో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బిషప్ డాక్టర్ జె సుదర్శనంను మునగాలలోని పెనుయేలు వర్షిప్ సెంటర్ సంఘం ఆదివారం పెనుయేలు వర్షిప్ సెంటర్ చర్చిలో జరిగిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో బిషప్ డాక్టర్ జె సుదర్శనంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ జె సుదర్శనం మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలోని క్రైస్తవులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను అందజేయడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాక ఎవరైనా బిసిసి సర్టిఫికెట్ పొందడానికి సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆ విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి తప్పకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో క్రైస్తవుల సమాధులకు స్థలాలు, క్రిస్టియన్ భవన్ ల నిర్మాణం, క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించిన లోన్లు తదితరాంశాలపై



ప్రత్యేక దృష్టి పెట్టి క్రైస్తవులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. తనకు ప్రత్యేక సన్మానం చేసిన మునగాల పెనుయేలు వర్షిప్ సెంటర్ సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రాజు, పి. కరుణ, జె. మార్తమ్మ, ఎల్. పూలమ్మ, కె. ఉపేందర్, కత్తి శ్రీను, ఎస్. వాణి, తబిత, తిరుమల, సంతోషమ్మ, పి. కరుణాకర్, ఎల్. అంజలి, ఎల్. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కాలనీలోని షాదీఖానా సమస్యను కాలనీవాసులతో కలిసి గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ని కలిసిన ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మున్న భాష...

అక్షర విజేత గద్వాల్ బ్యూరో

విషయం బీడీ కాలనీ లోని షాదీ ఖానా గురించి ఎదుగుబొదుగు లేని ముస్లిం సామాజిక వర్గానికి మేలు చేసే ఉద్దేశంతో ప్రభుత్వం బీడీ కాలనీలో ఒక ఎకరా 30 గుంటల భూమిని కేటాయించడం జరిగింది ఈ షాదీ ఖానా అందుబాటులోకి వస్తే పేద ముస్లిం వర్గానికి ఎంతో మేలు జరుగుతుంది వేలకు వేలు ఖర్చుపెట్టి ప్రైవేటు ఫంక్షన్ హాల్లు తీసుకోలేని బీదవారు ఈ షాదీఖానాలో తక్కువ ఖర్చుతో తమ పిల్లలకు పెళ్లిళ్లు చేసుకోగలరు అనే ఉద్దేశంతోనే ప్రభుత్వం భూమిని కేటాయించింది ఈ భూమికి కాంపౌండ్ వాల్ గాని ఫినిషింగ్ గాని లేకపోవడంతో కబ్జాదారులు దొంగ పట్టాలను పుట్టిస్తున్నారు ఈ సమస్యను ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోవడం జరిగినది సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే త్వరలోనే ఈ భూమికి రక్షణ గా ఫినిషింగ్ నిర్మిస్తానని మాట ఇవ్వడం జరిగింది దొంగ పట్టాలు పుట్టించిన వారి మీద చర్యలు కూడా తీసుకుంటామని మాట ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా సెక్రెటరీ ఇమాముద్దీన్%ఎ%మండల అధ్యక్షులు ఎండి రఫీ జిల్లా జాయింట్ సెక్రెటరీ షర్ఫుద్దీన్ షఫీఎస్.కె సైజాద్ కాలనీవాసులు.మాజీ కౌన్సిలర్ అన్వర్



మగ్బూల్ అహ్మద్భాషా భాయ్షరీఫ్అమీర్ బేగ్మహమ్మద్ నదీమ్అస్లాం ఎండి మెహబూబ్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు


# కాలువను శుభ్రపరచండి సారు.... పిచ్చిమొక్కలతో నిండిపోయిన బిచ్కుంద ప్రధాన కాలువ

అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని అన్నదమ్ముల చెరువు నుండి కమ్మరి చెరువుకు నీళ్లు పారే ప్రధాన కాలువ ఇప్పుడు పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలు చెత్తాచెదారం నిండి అధ్వానంగా మారింది. కనీసం నీళ్లు పోవడానికి కూడా స్థలం లేకుండా పిచ్చి మొక్కలు పేరుకుపోయాయి. ఈ కాలువ దాదాపుగా పది మీటర్ల వెడల్పు,రెండు కిలోమీటర్ల పొడవు ఉండేది. అన్నదమ్ముల చెరువు, గిద్ద చెరువు,గంగాళం,పోచమ్మ కుంట నుండి వచ్చిన అలుగునీరు ఈ కాలువ ద్వారానే కమ్మరి చెరువులోకి వెళ్ళేవి. కానీ ఇప్పుడు కాలువ పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. ప్రస్తుతమి కాలువ కొంతవరకు కబ్జాలకు గురై, పూర్తిగా మురికి కాలువగా మారింది. వర్షాకాలం కావడంతో కాలువ నుండి నీళ్లు వెళ్ళక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కాలువ పూడిక తీసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**నిధుల కొరతతో కాలువను బాగు చేయలేకపోతున్నాం**

నిధుల కొరత వలన కాలువను శుభ్రపరచలేకపోతున్నామన్నారు. కాలువ శుభ్రం చేసేందుకు నిధులు కావాలని ఉన్నతాధికారులకు నివేదించమన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం శుభ్రం చేసిన డబ్బులలే ఇప్పటి వరకు రాలేదని తెలిపారు. పైనుండి డబ్బు రాగానే కాలువను శుభ్రం చేస్తామన్నారు.
చందు, ఇరిగేషన్ ఏఈ.





# ధరూర్ మండల కేంద్రంలో డి ఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా మల్లు రవి నాగర్ కర్నూల్ ఎంపీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత ధరూర్

ప్రజా హృదయ నేత ప్రజల గుండె చప్పుడు అన్న అంటే పిలిస్తే పలికే, సహాయం చేసే నాయకుడు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు ధరూర్ మండల కేంద్రంలోని శక్తి కాంప్లెక్స్ కార్యాలయం నందు గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది ఈ జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బర్తడే కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా డిఆర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నోకోబడిన మేధావి రాజకీయ చాణిక్యుడు వ్యక్తి ఎంతోమందికి రాజకీయ ఆదర్శ నాయకుడు యువతరంకు మార్గదర్శి అని మాట్లాడడం జరిగింది.ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో రాజకీయ ప్రస్థానంలో మీ ప్రయాణం ఎందరికి ఆదర్శం కావాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సీసల వెంకటరెడ్డి కాపులకుంట సుధాకర్ రెడ్డి డి ఆర్ శ్రీ హర్ష జాంపల్లి సుధాకర్ రెడ్డి విజయ మోహన్ రెడ్డి వెంకటేష్ నాయుడు సంకట నాగరాజు వాహిద్ డ్రైవర్ వెంకట రాములు సత్తన్న లాజర్ మమ్మద్ కాజా డి శ్రీనివాస్ సత్యం మార్లవీడు కాంగ్రెస్ నాయకులు రమణయ్య భీంపురం కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సభలు పెట్ట కుండా “ఆర్ఆర్ఆర్” రోడ్డు భూములు సర్వే చెయ్యడం ఆపాలి

**సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

గ్రామాలలో గ్రామ సభలు పెట్టకుండా అధికారులు “ఆర్ఆర్ఆర్” రోడ్డు భూములు సర్వే చేస్తూ రైతులను భయ భ్రాంతులకు గురిచేయడం సరికాదని సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. గత 3 రోజులుగా నర్సాపూర్ చౌరస్తాలో రైతులు చేస్తున్న దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడరు. గ్రామ సభలు పెట్టీ రైతులను ఒప్పించిన తర్వాతనే భూమి సర్వేలు చేయాలి తప్ప అధికారులు రైతులకు తెలియకుండానే గ్రామాలలో సర్వేలు నిర్వహించడం సరికాదన్నారు. గ్రామ సభలు పెట్టే వరకు భూ సేకరణ ఆపాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎతున్న పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బిచ్కుంద లో ఘనంగా బోనాల పండుగ

అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గ్రామ ప్రజలు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.మహిళలు బోనాలు ఎత్తుకొని వెళ్లి పెద్ద పోచమ్మ అమ్మవారికి సమర్పించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆలయానికి వెళ్లి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని అమ్మవారికి మొక్కుకున్నారు.గ్రామ ప్రజలంతా ఒక్కసారి అమ్మవారిని దర్శించుకోవడంతో గుడి వద్ద సందడి వాతావరణం మేల్కొంది.గ్రామ ప్రజలంతా ఒక్కసారి అమ్మవారిని దర్శించుకోవడంతో గుడి వద్ద సందడి వాతావరణం మేల్కొంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు,యువకులు నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 15,2024
హైదరాబాద్

## ఘనంగా ఎంపి మల్లు రవి జన్మదిన వేడుక....

### కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బి.ఎస్.కేశవ్



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి జన్మదిన సందర్భంగా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మల్లు రవి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు...కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి పార్లమెంటు సభ్యుడు మల్లు రవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి ప్రదాత,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడిగా, పార్లమెంటు సభ్యుడిగా మల్లు రవి ప్రత్యేక గుర్తింపు పొందినారని,పార్లమెంటు సభ్యుడిగా నడిగడ్డ ప్రాంత అభివృద్ధి కోసం తనవంతు కృషి ఉండాలని, ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి,అలంపూర్ మాల శ్రీనివాసులు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,నరహరి గౌడ్,ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్,డిటిడిసి నర్సింహులు,నాగరాజు, జమ్మిచేడు సురేష్, తుమ్మల నర్సింహులు, భాస్కర్ యాదవ్, అల్వాల రాజశేఖరరెడ్డి,కొటేష్,నంబర్ నర్సింహులు,రంజిత్ కుమార్,పూడూర్ ఈశ్వర్, కృష్ణమూర్తి,బోయ శ్రీనివాసులు,ఇమ్మనేయిల్,కమ్మరి రాము,రాజ నర్సింహులు చిరు,దడవాయి నర్సింహులు,ఇసుక పరుశ,కుమ్మరి నారాయణ, జయసింహ,ఏకే వెంకటన్న,తెలుగు మద్దిలేటి తదితరులు ఉన్నారు

## మమ్మల్నిచల్లగాచూడమ్మా

### పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికిబోనాలు



అక్షర విజేత, రాయికల్: తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలోన శ్రీ పోచమ్మ తల్లి బోనాలను రాయికల్ పట్టణంలో ఆదివారం నాడు పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం, మహిళా పద్మశాలి సేవా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మార్కండేయ దేవాలయం నుండి గాంధీ విగ్రహం చౌరస్తా , అంగడిబజారు గుండా పోచమ్మ ఆలయం వరకు పద్మశాలి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. మమ్ములను చల్లంగా అమ్మ చూడాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ భోగ శ్రావణి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు విశ్వనాథం, యువజన సేవా సంఘం అధ్యక్షుడు సామలసతీష్, కుల పెద్దలు, కుల సంఘ నాయకులు గాజంగి అశోక్, కాంతారావు, తదితరులు, కుల బాంధవులు, మహిళలు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

అక్షర విజేత మందమర్రి
మందమరి పురపాలక సంఘ పరిధిలో జిల్లా కలెక్టర్, మంచిర్యాల. ఆదేశానుసారము ఈరోజు అనగా .14-07 .2024 ఆదివారం నాడు కార్యక్రమం వార్డు నెం.19 విద్యానగర్ ఏరియా లోని ఎస్సీ ఎస్టీ కాలనిలో.మున్సిపల్ కమిషనర్. నిలిగొండ వెంకటేశ్వర్లు నిర్వహించడం జరిగినది.వార్డు నెం.19 లో ఇంటింటికి తిరుగుతూ అంటూ వ్యాధులు జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా దోమలు ఈగలు ద్వారాపెరగకుండా పరిసరాల్లో శుభ్రపరచడం కొరకు రాబోవు వర్ష కాలంలో రాబోవు సీజనల్ వ్యాధుల ను దృష్టిలో ఉంచుకొని ఇంటిలో ఉపయోగం లేని ఎయిర్ కూలర్, ఫ్రిజ్ లలో నీటి నిలువ చేరకుండా చూడాలి. పగిలిపోయినా కుండలు మరియు ప్లాస్టిక్ డబ్బలలో చాలా కాలము నుండి నిల్వ ఉంచిన నీళ్లు లేదా మరీ ఇతర మురికిని వెంటనే ఖాళీ చేసి ఇండ్లకు దూరముగా పారి వేయ గలరు. కొబ్బరి బొండాలు, పాత టైర్లు లేకుండా చూసుకోవాలి. నీటి ట్యాంక్లను శుభ్రపరచడం, వాటికి మూతలు సరిచేసుకోవాలి. అందువల్లన రాబోయే రోజుల్లో దోమల నుండి వచ్చే డెంగ్యూ, చికెన్ గున్య మొదలగు వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు అని తెలియపరిచారు. మరియు సిబ్బందికి సూచనలు కూడా చేశారు.ఈరోజు మందమర్రి మున్సిపాలిటీ లోని వార్డ్ లో స్పెషల్ సానిటేషన్ డ్రై వ్ కింద సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా పరిశుభ్రత చేపట్టుట, మురికి కాలువల పూడిక తీయుట, బ్లీచింగ్ పౌడర్ చల్లించుట, దోమల మందు స్ప్రే చేయుట మొదలు కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్. నిలిగొండ వెంకటేశ్వర్లు. పర్యవేక్షించడం జరిగింది.ఉన్నతాధికారుల సూచనల మేరకు వర్షాకాలానికి ముందు వర్షాకాల అనంతర సమయంలో వచ్చు సీజనల్ వ్యాధు లతో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందు జాగ్రత్త చర్యలుపరిశుభ్రమైన సురక్షితమైన కాచి చల్లార్చిన నీటిని తాగాలి, నిలువ ఉన్న ఆహార పదార్థాలను కాకుండా వేడివేడిగా ఉన్నటువంటి ఆహారపార్థాలను భుజించాలి. తాజా కూరగాయలను తీసుకుంటే మంచిది వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్ నివారించడం మంచిది. బండ్ల వద్ద ఆహారాన్ని తయారు చేయడానికి ఉపయోగించే కూరగాయలు మరియు నీరు కలుషితం కావచ్చు



వీటివల్ల టైఫాయిడ్ కలర్ వంటి అనేక రకాల ఇన్ఫెక్షన్ కారణం కావచ్చు. వర్షాకాలంలో ఎక్కువ తడవడం మంచిది కాదు ఒకవేళ అలా వర్షంలో తడిస్తే వెంటనే వేడి నీటితో స్నానం చేయాలి, రోగ నిరోధక శక్తిని పెంచే పండ్లను ఎక్కువ తినండి. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకునగలరు. దోమల బారి నుండి కాపాడుకునేలా ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించండి. రోగ నిర్ధారణ పరీక్షల విషయంలో కూడా ఆలస్యం చేయకుండా జాగ్రత్తగా రోగాలు రాకుండా జాగ్రత్త పడండి. ఒకవేళ వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోండి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా లేకుంటే తీవ్ర ఇబ్బందిని ఎదుర్కోవాల్సి వస్తుంది, కాబట్టి మీ ఆరోగ్యానికి మీరే ప్రాధాన్యత ఇవ్వండి అని ప్రజలకు అవగాహన కల్పించారు.ఇట్టి శుభ్రత కార్యక్రమము ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పదినిమిషాల కార్యక్రమం వివిధ వార్డు లలో నివహించడం జరుగును. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి ప్రవీణ్ లార్డ్ ఆఫీసర్లు కే రాజన్న అలిశాల అంజలి ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం టాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ మీ శ్యాం బాబు బెక్కం ప్రసాద్ మామిడిపల్లి తిరుపతి ఇన్చార్జి జవా న్ మేకల నరేష్ మెప్మా ఆర్ పి లు మరియు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నా రు.

## ఆక్రమించిన భూములను ప్రభుత్వానికి, ప్రజలకు అప్పగించకుంటే

### కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటిని ముట్టడిస్తాం - సిపిఐఎం

అక్షర విజేత, కొమురవెల్లి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన భూధాన్, సీలింగ్, వెంచర్ భూములను ప్రభుత్వానికి, ప్రజలకు, మున్సిపాలిటీకి వెంటనే అప్పగించాలని లేనిపక్షంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేసి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని, భూ కబ్జాలు చేస్తూ అధికారులను లోబర్చుకొని రికార్డులు మార్చుకొని భూములను అనుభవవిస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎంగిలి మెతుకులకు కక్కుర్తి పడి వాస్తవాలను తెలుసుకోకుండా సిపిఎం పార్టీని, సిపిఎం నాయకులను విమర్శించే నైతికత తమ స్వార్థం కోసం రకరకాల పార్టీలు మారే సనాది భాస్కర్, చెరుకు రమణారెడ్డి లకు లేదని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, తాజా మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, మత్స్య కార్మిక సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి లు హెచ్చరించడం జరిగింది. ఆదివారం రోజున చేర్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో చేర్యాల ప్రాంత ముఖ్య కార్యకర్తల సమావేశం బండ కింది అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొంగరి వెంకట మావో, తాడూరి రవీందర్, దాసరి ప్రశాంత్, తేలు ఇస్తారి లు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో సిపిఎం పార్టీ అలుపెరుగని ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నదని ఈ పోరాటాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రభుత్వ సీలింగ్ భూదాన్ భూములను వెంచర్ భూములను ప్రభుత్వ చట్టాలను తుంగలో తొక్కి రెవెన్యూ సబ్ రిజిస్టర్ అధికారులను లోవర్చుకొని తన ధన బలము అధికార పొలంతో సుమారు 30 ఎకరాల 21 భూమిని ప్రభుత్వానికి ప్రజలకు చెందాల్సిన ఈ భూములను ఆక్రమించి అనుభవిస్తున్నాడని ఈ భూములను వెంటనే ప్రభుత్వానికి ప్రజలకు అప్పగించాలని ఇటీవల సిపిఎం పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలుగుదేశం, టిఎమ్ఆర్పిఎస్ సంయుక్తంగా చేస్తున్న పోరాటాలను ప్రజలు ప్రశంసిస్తుంటే కొంతమంది కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎంగిలి మెతుకులకు అలవాటు పడ్డ వ్యక్తులు, తమ ఉనికి కోసం పార్టీలను మార్చే వ్యక్తులు సిపిఎం పార్టీ పోరాటాలను సిపిఎం నాయకులను విమర్శించడం సూర్యుని పైన ఉమ్మి వేయడం లాంటిదని ఈ విమర్శలు మానుకోవాలని ఇప్పటికైనా ఈ భూముల రికార్డులను తెలుసుకొని మాట్లాడాలని విమర్శించడమే పనిగట్టుకుంటే ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల పట్టణంలో 984, 985, 987 సర్వే నంబర్లలో వెంచర్ చేసి వెంచర్ నిబంధనలను గాలికి వదిలేసి వెంచర్లో నివసిస్తున్న ప్రజల అవసరార్థం బడి ఆట స్థలము పబ్లిక్ పార్క్ లాంటి వాటికి మున్సిపాలిటీకి వెంచరు చేసిన భూమిలో పది శాతం భూమిని



అప్పగించాల్సిన దానిని రెండు ఎకరాల భూమిని తన వద్దే ఉంచుకొని ఇతరులకు అమ్మాలని చూస్తున్నాడని ఈ భూమిని వెంటనే మున్సిపాలిటీకి అప్పగించాలని, చేర్యాల శివారు వావిళ్ళ వంపులో 1030 సర్వే నంబర్లో ఏడెకరాల ఒక గుంట భూదాన్ భూమిని రెవెన్యూ అధికారులను, సబ్ రిజిస్టార్ ను లోవర్చుకొని రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూములను అనుభవిస్తున్నాడని, వందలాది ఎకరాల భూములు గల కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ప్రభుత్వ భూదాన్ భూమిని పట్టా చేసుకొని ఎలా అనుభవిస్తున్నాడో సిపిఎం ను విమర్శించే వారు ముందు తెలుసుకోవాలని ఇప్పటికైనా కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించి అనుభవిస్తున్న భూములను ప్రభుత్వానికి ప్రజలకు అప్పగించాలని లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ప్రభుత్వానికి ఆక్రమించిన భూములను అప్పజెప్పకుండా వ్యవహరిస్తే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని, ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదల చేత ఈ భూములలో జెండాలు పాతించి గుడిసెలు వేయిస్తామని అంచలంచలుగా ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, ఎర్ర బోసు అశోక్, దాసరి చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

అక్షర విజేత,మానవపాడు
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల పరిధిలోని మద్దూరు గ్రామానికి చెందిన కే లక్ష్మన్న 21000/-అదే గ్రామానికి చెందిన రాజకుమార్ కు 60000/- చిన్న పోతులపాడు గ్రామానికి చెందిన హరిజన నాగమద్దిలేటి 12000/- చెన్నిపాడు గ్రామానికి చెందిన హరిజన బీసన్న 21000, పి అలింబి 12,000, పెద్ద ఆముదాలపాడు గ్రామానికి చెందిన జీ నరసింహులు 20000, నారాయణపురం గ్రామానికి చెందిన పి శివమ్మ 14000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే విజయుడు స్వయంగా ఇంటికి వెళ్లి బాధితులకు అందజేశారు.అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్ రెడ్డిని పరామర్శించి మన ధైర్యం నింపారు. బొరెల్లి గ్రామానికి చెందిన వానదేవుడు 30000, పల్లెపాడు గ్రామానికి చెందిన గొల్ల స్వాతి కు లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే విజయుడు స్వయంగా



ఇంటికి వెళ్లి సిఏంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద లో ఘనంగా బోనాల పండుగ



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గ్రామ ప్రజలు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.మహిళలు బోనాలు ఎత్తుకొని వెళ్లి పెద్ద పోచమ్మ అమ్మవారికి సమర్పించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆలయానికి వెళ్లి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని అమ్మవారికి మొక్కుకున్నారు.గ్రామ ప్రజలంతా ఒక్కసారి అమ్మవారిని దర్శించుకోవడంతో గుడి వద్ద సందడి వాతావరణం మేల్కొంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు,యువకులు నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ మల్లురవి కీ శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నేతలు



అక్షర విజేత:అచ్చంపేట
నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి ని జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్,జిల్లా ఉపాధ్యక్షుడు రేణయ్య ,వడ్నాల హరి, మహేష్ తదితరులు

## తాడువాయి గ్రామంలో విష జ్వరాలు ఆర్డిఓ కోదాడ గారి ఆకస్మిక తనిఖీ



అక్షర విజేత మునగాల
గత పది రోజులుగా తాడువాయి గ్రామంలో విష జ్వరాలు ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయంలో గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఏర్పాటుచేసిన వైద్య ప్రత్యేక శిబిరాన్ని పరిశీలించారు అక్కడ ఉన్న సిబ్బంది తోటి అదే విధంగా గ్రామస్తుల తోటి క్యాంపు నిర్వహణ చికిత్స విషయం లో సూచనలు చేశారు అదేవిధంగా రేపటి నుంచి స్కూలు ఉన్నందున గోపాలమిత్ర భవనానికి షిఫ్ట్ చేయుటకు డాక్టర్ గారికి ఎంపిటిఓ గారికి ఆదేశించారు అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు ప్రతిరోజు గ్రామాన్ని శుభ్రపరచాల్సినదిగా సిబ్బందికి తెలిపినారు. మరియు గ్రామస్తులు కూడా తమ తమ ఇండ్లను ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అదే విధంగా ఈ సీజన్లో దోమలు ఈగలు వ్యాప్తి చెందుతాయని ఎప్పటికప్పుడు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని అదేవిధంగా మంచి నీటిని వేడి చేసుకుని తాగాలని పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వి. ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఎంపీఓ భూపాల్ రెడ్డి, రేపాల డాక్టర్ శ్రీశైలం, స్థానిక డాక్టర్ వైష్ణవి గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంత్రి పదవి ఇవ్వాలని దేవాలయాల్లో పూజలు. కాట్రియాల గ్రామంలో శివాలయంలో పూజలు.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మెదక్ యువ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంత్రి కావాలని కాంగ్రెస్ నాయకుడు కమ్మరి రమేష్ చారి ఆద్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ సంద్భంగా కాంగ్రెస్ నాయకులు కమ్మరి రమేష్ చారి మాట్లాడుతూ దేశంలోనే అతి చిన్న వయసులో ఎమ్మెల్యే అయిన ఎమ్మెసెస్ఓ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న యువ ఎమ్మెల్యేను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి కి విన్నవించడం జరిగింది.వారి సేవలు రాష్ట్రస్థాయిలో విస్తరించాలని మైనంపల్లి రోహిత్ కి మంత్రివర్గంలో స్థానంలో దక్కాలని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివుని ప్రార్థించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల పెంటయ్య, సునీల్ ,రాజు, బాబు,ఎలక్షన్, శ్రీకాంత్,సతీష్,మురళి, శ్రీధర్, కమల్, సందీప్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ధర్మారంలో ఘనంగా పోచమ్మ బోనాలు.

**ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బోనాలు తీశారు.**

**పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.**




అక్షర విజేత. రామాయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మించిన నల్ల పోచమ్మ దేవాలయం లో మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, కెపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అమ్మవారికి బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల మాజీ ఎంపీపీ వైస్ ఉపాధ్యక్షు రాలు స్రవంతి సిద్ధిరాం రెడ్డి ఆధ్వర్యంలో గుడి వద్ద వచ్చిన పెద్దలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరికల్ మండల శ్రీ వీర శైవ లింగాయత్ అధ్యక్షుడిగా తీలేరు బసవరాజ్...







అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లాలోని శ్రీ వీర శైవ లింగయత్ మరికల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం మరికల్ మండల కేంద్రంలోని శివాలయంలో ఎన్నుకోవడం జరిగింది . మండల సంఘం గౌరవ అధ్యక్షులుగా డి .బసవరాజ్( తీలేర్), అధ్యక్షులుగా ఎల్ తిప్పయ్య మరికల్ ప్రధాన కార్యదర్శిగా గట్టు బసంత్ కన్మనూర్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ మల్లికార్జున్, మరికల్ ఆకుల మల్లికార్జున్ కోశాధికారిగా శెట్టి సోమనాథ్, మరికల్ ముఖ్య సలహాదారులుగా కలుగుటి పెద్ద వీరన్న గొబ్బూరు వీరేశం, నెమలిక శరణప్ప ,పొగాకు శివప్రసాద్ లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మరికల్ మండల యువజన కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల్లో యూత్ అధ్యక్షులుగా బెలగుంది చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా రాయచూర్ బసవరాజ్, కనుమనూరు ఉల్లి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల వీరేష్, మరికల్ కోశాధికారిగా నెమలీక సూర్యకాంత్ కనుమనూరు సహాయ కార్యదర్శిగా షాపూర్ నాగేష్ ముఖ్య సలహాదారులుగా శెట్టి, మహేందర్ మరికల్ కలుగుటి కుమార్ మరికల్ బలిజ శంకర్ చంద్రశేఖర్ కలుగూటి వీరేష్ లను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు జీ శివకుమార్ , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కొండా వీరన్న , జిల్లా గౌరవాధ్యక్షులు మల్లికార్జున్ అధ్యక్షులు ఇంజనీర్ రవికుమార్ ,ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఉపాధ్యక్షులు శంకర్ బాబు , మరికల్ గ్రామ సమాజం పెద్దలు జి జగదీశ్వర్ , వీరన్న ,నారాయణపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు లిక్కీ రఘు బాబు సమాజం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు కాటమయ్య రక్ష

### కిట్ల పంపిణీ హర్షణీయం గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్



అక్షర విజేత మరిపెడ:-
రాష్ట్రంలోని తాటి , ఈత చెట్లు ఎక్కి కళ్ళు గీసే గీత కార్మికుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేయడం హర్షణీయమని గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కల్లు గీత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం అందించే కిట్లలో తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్ ,లెగ్ లూప్ వంటి పరికరాలను అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బి.సి. రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ వ్యాప్త గీత కార్మికుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ఆసిఫాబాద్ లో ఘనంగా మొహరం ఉత్సవాలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ పట్టణంలోని భువమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం మొహరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు ఈనెల 16 న పెద్ద సరిగేతు కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




అక్షర విజేత జడ్చర్ల..
మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు 2003-2004 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ,సుమారు 20 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, తమకు విద్య బుద్ధులు నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులు జ్ఞాపికలను అందజేశారు, ఆనాటి గురువులు మదర్, జాంగిర్, లక్ష్మణ్, సత్యనారాయణ రెడ్డి, రామలింగం, దేవదాస్, మాధవి లత , ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ మీ యొక్క తల్లిదండ్రులను అందరూ బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చెట్లను నాటాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS

విజేత

సోమవారం జూలై 15,2024

హైదరాబాద్

## పదవీ విరమణ సత్కార మహోత్సవం-

### ఎస్ జి టి ఉపాధ్యాయులు బానోత్ రాజన్న సేవలు వెలకట్టలేనివి, అతిధుల వక్కానింపు,





అక్షర విజేత ఖమ్మం టౌన్ :- గిరిజన సంక్షేమ శాఖలోనే 41 సం లు ఎస్జీటీ ఉపాధ్యాయ పదవీ బాధ్యతలు నిష్కళంగా నిర్వహించిన బానోత్ రాజన్ సేవలు వెల్లకట్టలేవని వక్తలు కొనియాడారు . ఆదివారం శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 13 తన స్వగృహంలో నిర్వహించిన సన్మాన మహోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు , బంధువులు , స్నేహితులు మరియు రాజన్ శిష్యులు పాల్గొని పూలదండలు , బొకేలు , జ్ఞాపికలు శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు నాగమల్లేశ్వరావు , నాగేశ్వరావు , రాందాస్ , ఏసిఎంఓ నాగేశ్వరావు , విశ్రాంతి ఉపాధ్యాయులు పూర్ణచ్చందర్ , శ్రీరామ్ సింగ్ , ముత్తయ్య , మాధవరావు , పెన్షనర్స్ సంఘం నుండి గోపి చంద్ , రాందాస్ , రాకం శ్యామ్ బాబు , జయరమని , ఏహెచ్ఎస్ ఉసిరికాయలపల్లి నుండి హెచ్ఎం నామ , రమేష్ సపావట్ , గుగులోత్ రమేష్ , హనుమంత్ నాయక్ , జ్యోత్స , యామిని , వాసంతి మరియు బానోత్ రాజన్ భార్య ఆశ కుమారి పాల్గొన్నారు .

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి గారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన



అక్షర విజేత గద్వాల్ బ్యూరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి, గంజిపేట శంకర్ 14 వ, వార్డు కౌన్సిలర్నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ మల్లు రవి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని.. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల, పేదలకు అండగా నిలిచే నా నాయకుడు.. అంబేద్కర్ వారసుడు, గాంధీయవాది, క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ వాది, పిలిస్తే పలికే ప్రజా నాయకుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి కి మరొకసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి గంజిపేట శంకర్ 14 వ వార్డు కౌన్సిలర్

## ఈరవత్రి అనిల్ ను సన్మానించిన పద్మశాలిలు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తెలంగాణ రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాజీ విప్ ఈరవత్రి అనిల్ ను పద్మశాలిలు ఘనంగా సన్మానించారు. ఆదివారం నగరంలోని కోటగల్లిలో మార్కెండేయ మందిరం ప్రక్కన గల పద్మశాలి సంఘంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఈరవత్రి అనిల్ ను శాలువా,పూలమాలలతో పద్మశాలిలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ పద్మశాలిలు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నగర పద్మశాలి సంఘం అధ్యక్షులు గెజ్జెటి వెంకట్ నర్సయ్య, ఉపాధ్యక్షులు గంట్యాల వెంకటేష్, అవదూత దశరథం, ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి, కోశాధికారి కైరంకోండ విఠల్, సహాయ కార్యదర్శులు దాసరి గుండయ్య, బింగి మోహన్ తదితరులున్నారు.

## అభయ హస్తం హామీలను అమలు పరచాలంటూ పోస్టర్ విడుదల.

## మరికల్ మండల మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ.

అక్షర విజేత/మరికల్/ధన్వాడ: మరికల్ :పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీశ్రీశ్రీ గజలమ్మ దేవాలయ ప్రాంగణంలో ముదిరాజుల సంఘం సమావేశం నిర్వహించారు.ముదిరాజులను బిసి-డి గ్రూపు నుండి బీసీఏ గ్రూపుకు మార్చాలని మరికల్ మండల మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గజ్జలమ్మ దేవాలయం ఆవరణలో ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు చేయాలంటూ పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు అందించే బదులు, నగదు బదిలీ చేయాలని , అలాగే ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ, 1000 కోట్లు కేటాయించాలన్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మరికల్ మండల మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జంగిడి శ్రీనివాసులు,మరికల్ మండలం ముదిరాజ్ సీనియర్ నాయకులు పెంట మీద నర్సింలు, బొంత తిమ్మన్న, సురటి శేఖర్, జంపుల కొండయ్య, పెంట మీది సత్తన్న, మేస్త్రి కురుమన్న, అడిగోని శేఖర్, సురటి శ్రీనివాసులు, పోలేమోని.రామకృష్ణ, బొంత చంద్రప్ప. ఉందెకోడు వెంకట్ రాములు, ఎలిగండ్ల సుతారి రాములు, పటేల్ శ్రీనివాసులు, పల్లెగడ్డ రాయుడు, జంగిడి చంద్రశేఖర్, పెంటమీది.రవి కిరణ్, జంగిడి మోగులప్ప, పోలేముని రమేష్, జంగిడి యాదయ్య, మహేష్, రఘుమూర్తి,





అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం మహిళా కమిటీ ఆధ్వర్యంలో

### ఈ రోజు జరిగిన గోరింటాకు పండుగ లలితా సహస్ర నామ పారాయణం





అక్షర విజేత ఖమ్మం టౌన్ :- నగరంలో ఈరోజు కుల,మతాలకు అతీతంగా గోరింటాకు పండగ, లలితా సహస్ర నామ పారాయణం లో పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నాగండ్ల దీపక్ చౌదరి - మాధవి గారి దంపతులకు, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు స్వరూప గారికి ప్రత్యేక ధన్యవాదాలు. మా మహిళా కమిటీ విస్తరణ లో భాగంగా జాతీయ ప్రధాన కార్యదర్శి గా శ్రీమతి. సోమరాజు శ్రీదేవి, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా సత్రం శశిప్రభ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా వల్లూరి అంజని, ఖమ్మం పట్టణ అధ్యక్షురాలిగా ఆదిరాజు పద్మావతి, తెలంగాణా రాష్ట్ర యువజన మహిళా విభాగం అధ్యక్షురాలు గా పరిమి మౌళిక గార్లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫణి శర్మ, వల్లూరి రంగారావు, కొలిపాక జ్యోతి, అక్కిరాజు గోపాల క్రుష్ణారావు, కావూరు ఆంజనేయ శాస్త్రి, కొండపల్లి నాగేంద్ర శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆ గౌరీ మాత ఆశీశ్శులు కలగాలని కోరుకుంటున్నాను..... పరిమి అనంత లక్ష్మి, జాతీయ మహిళా అధ్యక్షురాలు, అఖిల భారత బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు

## శివ పంచాక్షరి జప యజ్ఞం సామూహిక ఇష్ట లింగార్చన






అక్షరవిజేత,సంగారెడ్డి : శివ పంచాక్షరి జప యజ్ఞ సామూహిక ఇష్ట లింగార్చన మహోత్సవంలో భాగంగా ఉదయము సామూహిక ఇష్ట లింగార్చన మరియు రోజు సాయంకాలం ప్రముఖమైన వక్తులచే ప్రవచనము మరియు శివా చార్యుల ధర్మ సందేశం అందించడంలో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక వక్త శ్రీమతి సత్యవాణి గారు వీరశైవ సమాజం, చౌకి మఠం సదాశివపేట ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కార్యక్రమంలో ప్రముఖ వక్తగా పాల్గొన్నారు. శివ పంచాక్షరి మంత్రం ఎంతో శ్రేష్టమైనదని సామూహికంగా ఉచ్చరించడం గొప్ప ఫలితాన్ని ఇస్తుందని అన్నారు.సృష్టిలో మహిళా మూర్తులకు ప్రత్యేకమైనటువంటి స్థానం ఉందని, భారతీయ సనాతన ధర్మంలో మహిళకు అత్యున్నతమైనటువంటి స్థానం కల్పించిందని ప్రవచనంలో తెలియజేశారు. శ్రీ మద్ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు 1008 డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి వారు సత్యవాణి ప్రవచనం గురించి మాట్లాడుతూ సమాజంలో వారందరినీ భక్తి మార్గంలో నడిపించేందుకు భక్తిపరమైనటువంటి ప్రవచనాలు అందిస్తున్న శ్రీమతి సత్యవాణికి మంగళ ఆశీస్సులు అందజేశారు.ష.బ్ర1008 శ్రీ శివయోగి శివాచార్య మహ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సృష్టిలో శివ పంచాక్షరి మంత్రాన్ని మించిన మరో మంత్రము లేదని , అలాంటి శివ పంచాక్షరి మంత్ర జప యజ్ఞం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని వారు ధర్మ సందేశాన్ని అందజేశారు.వీరశైవ సమాజం,చౌకి మఠం మహిళా సభ్యులు విచ్చేసినటువంటి వక్త మరియు శివాచార్యులను పూలమాల శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భక్తాదులందరికి కూడా అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని సమాజ అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొడగామ శ్రీశైలం, కోశాధికారి పులుమామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బస్వరాజ్ మరియు కార్యవర్గ సభ్యులు, అర్చక పురోహితులు భక్తులు పాల్గొన్నారు.









## చిట్టాపూర్ లిఫ్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలి ... కాంగ్రెస్ నాయకులు సునీల్ రెడ్డికి వీడీసీ, రైతుల వినతి



అక్షర విజేత, మోర్తాడ్ : చిట్టాపూర్ లిఫ్ట్ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి చిట్టాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు కలిసి విన్నవించారు. గత కొంత కాలం క్రితం లిఫ్ట్ మంజూర అయిందని, పనులు ఇప్పటివరకు ఎవరు కొనసాగించడం లేదని వారు సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామస్తుల సమస్యకు స్పందించి జిల్లా మంత్రుల, కార్పొరేషన్ పదవులు పొందిన వారితో పాటు సీఎం దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరలోనే కొనసాగేలా తన వంతు కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హామీనివ్వడంతో చిట్టాపూర్ గ్రామ విడిసి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీడిసి సభ్యులు లింగన్న, రాజారాం, రామరాజు, ధూమ్ రాజు, తెడ్డు సాయిలు, సత్యరాజు, రమేష్, సత్యం, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్య హరిచంద్ర పౌండేషన్ సేవలు మరువలేము వికలాంగునికి వీల్ చైర్ పంపిణీ చేసిన రాములు యాదవ్



అక్షరవిజేత,చారకొండ:
వికలాంగునికి వీల్ చైర్ పంపిణీ చేసిన సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్.ఆదివారం చారకొండ మండలం అగ్రహారం తండా గ్రామ పంచాయితీ కి చెందిన వికలాంగుడు జే కుమార్ నాయక్ అంగవైకల్యం తో ఇబ్బంది పడుతున్నాడు వారి బాధను చూడలేక సహాయం చేయాలని దృక్పథంతో చారకొండ మండల బీజేవైఎం అధ్యక్షులు రవి నాయక్ సత్య హరిచంద్ర పౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా రాములు యాదవ్ వెంటనే స్పందించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుమార్ నాయక్ కు వీల్ చైర్ పంపిణీ చేశారు.రవి నాయక్ మాట్లాడుతూ సత్య హరిచంద్ర పౌండేషన్ సేవలు మరవలేమని,చారకొండ మండల గ్రామాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో సేవలు,మంచి కార్యక్రమాలు చేయాలని దృక్పథంతో ముందుకు సాగాలని అగ్రహారం తండా గ్రామం నుండి సత్య హరిచంద్ర పౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రూప్సింగ్ నాయక్,గ్రామ పెద్దలు మల్లేష్,రాజేష్, రాజు,లక్ష్మణ్ నాయక్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఈరోజు ఖమ్మంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరావు సహకారంతో క్యాంపు కార్యాలయంలో 80 సీఎం రిలీఫ్ ఫండ్ (%జవీ=ఫీ%) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన ఖమ్మం మున్సిపల్ మేయర్ పునుకొల్లు నీరజ తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా ఆయా డివిజన్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్పొరేటర్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్స్ దుద్దుకూరు వెంకటేశ్వరావు, రాపర్తి శరత్, మలీదు జగన్, చామకూర వెంకటేశ్వర్, పల్లెబోయిన చంద్రం, మిక్కిలిని నరేందర్, అంజిరెడ్డి, నాళ్లం సతీష్, జాకీర్, బ్రహ్మారెడ్డి, పాలెంవెంకటరమణ, పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పెర ఉపేందర్. బాణాల లక్ష్మణ్, సింగం అంజయ్య. లక్కీ. బొమ్మ ఉదయ్ కుమార్. సీతమ్మ, మరియు అన్ని డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్ష విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని పలువురు బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన అఖిల రవి అనే వ్యక్తిభార్య ఇటీవల ఆనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కమ్మర్పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన లింగన్న అనే వ్యక్తి భార్య, తో పాటు తల్లి దురదృష్టవశాత్తు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మండల కేంద్రంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన భూమన్న బైపాస్ సర్జరీ చికిత్స చేయించుకున్నప్పటికీ దురదృష్టవశాత్తు మరణించరు. భూమన్న కుటుంబ సభ్యులను ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన గంగారం పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని గంగారాంను పరామర్శించారు. సునీల్ రెడ్డి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కాకతీయ కాలువకు పడ్డ గండిని పూడ్చి వేయించిన సునీల్ రెడ్డి



అక్ష విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండల కేంద్రం లో గల కాకతీయ కాలువకు గత వారం 10 రోజుల క్రితం గండి పడడంతో విషయం రైతుల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ రెడ్డి గండిని పూడ్చివేసి పనులను అప్పగించారు. ఆదివారం కాంట్రాక్టర్ గండిపడ్డ కాకతీయ కాలువపై గండిని పూడ్చి పనులను పూర్తి చేశారు. దీంతో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్వయంగా మెండోరా కాకతీయ కాలువ గండిపడ్డ ప్రాంతానికి వెళ్లి, కాంట్రాక్టర్ గండి పూడ్చి వేసినపనులను, ఆయా గ్రామాల రైతులతో సందర్శించి పూర్తయిన గండిపనులను పరిశీలించారు. గండిపడ్డ విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కాకతీయ కాల్వ పై గండిపడ్డ విషయం పై, ఇరిగేషన్ అధికారుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు కాకతీయ కాల్వ గండి మరమ్మత్తు పనులకై ప్రతి పదనలు పంపించారు. వర్ష కాలం కావడంతో రైతులకు పంటలు సాగు చేయడం జాప్యం జరుగుతుందని తెలుసుకొని, గండి పడడం వల్ల రైతులకు పంటల సాగుకు రైతులకునీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతాయని గుర్తించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ స్వయంగా గండి మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయడంతో ఆయా గ్రామాల రైతులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సంజీవరెడ్డి భవన్ లో ఆటో డ్రైవర్ల నిరసను



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఆటో డ్రైవర్ల పట్ల ఐ యన్ టి యు సి జిల్లా కమిటీ వైఖరి నిరసిస్తూ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా %ఱ% నగర కమిటీ ఆధ్వర్యంలో సంజీవరెడ్డి భవన్ నందు జిల్లా ఐ ఎన్ టి యు సి సమావేశాన్ని బహిష్కరించి నిరసన తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ కోసం యూనియన్ కోసం పనిచేసిన వారిని గుర్తించకుండా ఆటో యూనియన్ కి సంబంధం లేని వ్యక్తులకు బాధ్యతలు ఇస్తాం అని చెప్పడంతో డ్రైవర్స్ అందరూ మీటింగ్ ని బహిష్కరణ జరిగింది... ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గా విప్లవ కుమార్ నే కొనసాగించాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేయడం జరిగింది అదే విధంగా ఆటో యూనియన్ నగర ఉపాధ్యక్షులు గయజ్ పాష మాట్లాడుతూ... ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు గా ఉన్నటువంటి నరాల నరేష్ మోహన్ నాయుడు తన మాట విన లేదనే ఉద్దేశంతో తన పై కొంతమంది ని ఉసిగొల్పి హత్యయత్నానికి పాల్పడటం జరిగిందని దీనిపై జిల్లా ఐ ఎన్ టి యు సి దృష్టికి తీసుకొని వెళ్లిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గతంలో బిఆర్ఎస్ లో పనిచేసి ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేసిన వాళ్లను యూనియన్ లో తీసుకోవాలని ప్రయత్నం చేశారని దానిని అడ్డుకున్నందుకే మాపై కక్ష కట్టారని తెలిపారు... ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం మరియు మంత్రులు కలగజేసుకోని యూనియన్ సజావుగా నడిచే విధంగా చూడాలని కోరారు...

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1994 - 1995 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా నిర్వహించారు వారికి విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులు సత్యనారాయణ, బంగారు రెడ్డి,సత్యనారాయణ రెడ్డి కి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో చిరి సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు.దాదాపు మూడు దశాబ్దాల క్రితం చదువుకున్న అందరూ ఒక చోట కలుసుకుని కష్టసుఖాలు పంచుకున్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు భాగ్యరెడ్డి, అత్తెల్లి నవీన్ గుప్త,విష్ణువర్ధన్ రెడ్డి,రమేష్ రెడ్డి, మంతూర్ విష్ణు, కొండల్ రెడ్డి, మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ చిన్ననాటి మిత్రులం అందరం ఒక కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం సంతోషంగా ఉందని,చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సంతోషంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం జరిగిందని అన్నారు..

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత నంగునూరు:-
నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నర్మెట 2005-2006.బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం నర్మెట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము నర్మెట గ్రామంలో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ 18 సంవత్సరాల తరువాత ఈవిధంగాకలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు. మేము గురుదక్షిణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమని అన్నారు. మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంటామని తెలియజేశారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. విద్యార్థులదరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,2005-2006 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
సోమవారం జూలై 15,2024
హైదరాబాద్

# 1997- 98 బ్యాచ్ బాలికల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**అక్షరవిజేత, దేవరకొండ**
దేవరకొండ పట్టణంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో 1997 – 1998 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.. దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాల లో ఆదివారం రోజు పూర్వ విద్యార్థి గంజి యాదేశ్వరి ఆధ్వర్యంలో 1997-1998 సంవత్సరంలో పదవ తరగతి చదివిన బాలికలు తమ యొక్క తోటి స్నేహితుల తో కలిసి వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి స్వాగతించి పూలదండలు, శాలువాలతో ,సత్కరించి మెమొంటో లను అందజేసి గౌరవ వందనం చేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాలకు మేము స్నేహితులందరము కలిసి చదువుకున్న పాఠశాలలో ఈ గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహించుకోవడం, పాత రోజులను, సంతోషకరమైన, బాధాకరమైన, విషయాలను, గుర్తుచేసుకొని మాట్లాడుకో వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుడు టి నరసింహ, ఉపాధ్యాయురాలు రేబాక టీచర్ , ప్రమీల ఉపాధ్యాయురాలు, సునీత ఉపాధ్యాయులు, అలాగే పూర్వ విద్యార్థులు తిరందాసు యాదేశ్వరి, నామని విజయ, పగిడిమర్రి ధనలక్ష్మి , వనం నాగమణి, కలారి పుష్పలత, బూరుగు దీప, గంజి ధనమ్మ, కవిత,గంజి లక్ష్మి, పాము సుమలత, గోలి జ్యోతి, పున్న సుజాత, నామ పద్మ, గాజుల చంద్రకళ, గాజుల ధనమ్మ, నక్క లహరి, అప్పం పద్మ, విజయలక్ష్మి, ఏలే రమాదేవి, ముసిని అన్నపూర్ణ, సరిత, అనురాధ, ధనమ్మ, పుష్పలత మరియు పూర్వ పాఠశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మ చాల్లాగా దీవించమ్మ



**అక్షర విజేత గజ్వేల్:**
మండలం లోని కోండపోచమ్మ అమ్మవారిని ఆషాఢమాసం పురస్కారించుకోని పూర్వ స్నేహితులు కలిసి అమ్మవారిని దర్శించుకున్ని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు .

# ఘనంగా పట్టణ గాండ్ల సంఘం ఆధ్వర్యంలో బోనాలు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని సిర్నాపల్లి గడ్డి వద్ద గల గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపును గాండ్లసంఘం నుంచి పోచమ్మగల్లిలోని పెద్దపోచమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ పాడిపంటలు సమ%-%ద్ధిగాపండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి బోనాలు సమర్పించామన్నారు. అలాగే అమ్మవారికి సారే, బోనాలను సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రాజు, కోశాధికారి సాయిలు, గౌరవధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు రాము, సాయిలు, మహిళలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రాజు, కోశాధికారి సాయిలు, గౌరవధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు రాము, సాయిలు, మహిళలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్లగూడెం రక్తదాన శిబిరం విజయవంతం

**అక్షర విజేత వాజేడు**
ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల పరిధిలోని ఉప్పేడు గొల్లగూడెం గ్రామంలో గుండెల ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామ యువత ఏర్పాటుచేసిన



రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక చేయూత స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని స్థానిక వెంకటాపురం సిఐ బండారి కుమార్ ప్రారంభించగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ రక్త దాతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా గ్రామ యువత ఆహ్వానించిన సిఐ బండార్ కుమార్, వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సే మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అని ఆపత్కాలంలో ఉన్న తోటి మనిషికి ప్రాణం పోసే విలువైన సహాయమని అన్నారు. గ్రామాల్లోని యువత ఉప్పేడు గొల్లగూడెం యువతను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు వివిధ సేవా రంగాల్లో సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. యువతలో సేవాభావం పెంపొందిస్తున్న చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు చిడెం సాయి ప్రకాష్, గుండెల ప్రశాంత్, రావుల నాని, గుండెల మధు, కన్నబోయిన నరసింహారావు, తోట పూర్ణ, జాగరి మహేష్, బక్కతట్ల రాజు, బాతట్ల సంతోష్ మరియు గ్రామ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాదులో ఘనంగా నిర్వహించిన బోనాలు

## . . . నెత్తిన బోనమెత్తిన డా. ప్రతిమా రాజ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతి ఏడాది ఆషాడమాసంలో నిర్వహించే బోనాలను ఆదివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ బోనం ఎత్తుకున్నారు. పోతురాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపును జనరల్ ఆసుపత్రి నుండి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లోని బంగారు మైసమ్మ అమ్మవారికి ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి వస్త్రాలు, ఒడి బియ్యంను సమర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ సాంప్రదాయకరంగా మన పండుగలను నిర్వహించి మన సంస్కృతిని కాపాడాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లోని బంగారు మైసమ్మ అమ్మవారు చాలా శక్తి కలదని, మొక్కిన మొక్కులు తప్పక తీర్చే అమ్మవారు అని ఆమె అన్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఆ దేవత దయవలన ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఆయురారోగ్యైశ్వర్యముల తో వర్ధిల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# పరవళ్లు తొక్కుతున్న తెలంగాణ నయాగర బొగత.



**అక్షర విజేత వాజేడు**
ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అడవి ప్రాంతంలో ఉన్న బొగత జలపాతానికి భారీగా తరలివస్తున్న పర్యాటకులు రెండు రోజులుగా ఎగువ ఛత్తీస్గఢ్ అటవీ ప్రాంతంలో కురిసిన వర్షానికి జలకళ సంతరించుకున్న బొగత.50 అడుగుల ఎత్తు నుంచి పాలనురగలా దిగువకు ప్రవహిస్తు పర్యాటకులను కనువిందు చేస్తున్నా నీటిధార. దట్టమైన అడవి మార్గం గుండా ప్రవహిస్తూ వస్తున్న జల సవ్వడి తో జలపాతం అందాలను చూసి మురిసిపోతున్నా పర్యటకులు.

# బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కోటగల్లిలోని కోటమైసమ్మ బోనాలు, గాండ్ల సంఘం వారు నిర్వహించిన బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలలో ఒకటి బోనాల పండుగని రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్ధలతో బోనం చేసి అమ్మవారిని కొలవడం అనవయితీగా వస్తుందని అన్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజలు చేసి, నైవేద్యం సమర్పించడం జరుగుతుందని, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వచ్చినట్లు భక్తులందరు భావిస్తారని అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అమ్మవారు ఇందూర్ నగర ప్రజలందరిని అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు క న్వీనర్ సిరిగాద ధర్మపురి, నర్సింగ్ రావు, ఎడ్ల సత్యనారాయణ, చింతకాయల రాజు, వెల్డింగ్ నారాయణ, సబ్బం ప్రసాద్, సెబర్గ నర్సింగ్ తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడు తల్లి..

## టీపీసీసీ అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్




**అక్షర విజేత గజ్వేల్:**
రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు అన్నారు.ఆదివారం ఆషాడ మాసం సందర్భంగా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసం పురస్కరించుకొని శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని సూచించారు తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ నాయకులు నాయిని యాదగిరి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి గోపాల్ రావు,పీసీసీ కార్యదర్శి భాను ప్రకాష్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా,ములుగు మండల్ పార్టీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మోచి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

**అక్షరవిజేత, బోయిన్ పల్లి**
:వేములవాడ పట్టణంలో మోచి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొండ్లెపు ముత్యం ఆధ్వర్యంలో ఘనంగా



బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో నెత్తిన బోనాలతో డప్పు చప్పులతో ర్యాలీగా ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మోచికుల అధ్యక్షులు కొండ్లపు ముత్యం, ఉపాధ్యక్షులు వొటారి కారి బాలయ్య , ప్రధాన కార్యదర్శి ఓటారికారి లక్ష్మీరాజ్యం, కోశాధికారి కావల్ల మహేష్ మరియు కావల్ల శ్రీనివాస్, గోపి చిన్న బాలయ్య బిక్షపతి చిన్నగంగారం ముఖేష్ సత్తయ్య రాజేశం శ్యామ్ ప్రసాద్ మహిళలు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జులై 15.2024
హైదరాబాద్

## ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం అంకుషాపూర్ గ్రామంలో అధికార కాంగ్రెస్ నాయకులు చట్టవిరుద్ధంగా నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డా. ఆర్ఎస్ ప్రవిణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పులులతిరిగే అభయరణ్యానికి కేవలం 60 మీటర్ల దూరంలో నేషనల్ మైగర్ కన్జర్వేషన్ అథారిటీ, నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నారని దినిని ఆపాలని అన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎండోమెంట్ హైకోర్టు సివిల్ జడ్జి



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి ఆదివారం ఎండోమెంట్ హైకోర్టు సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు వారికి కన స్వాగతం పలికే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని అందించి ఆశీర్వదించారు.

## మొహరం వేడుకల్లో విషాదం

### పెద్దపులి వేసిన యువకుడు అస్వస్థతకు గురై మృతి



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలంలో మొహర్రం సందర్భంగా ఆదివారం పెద్దపులి వేషం వేసిన బెక్కం లక్ష్మణ్(25) తమ గుంపుతో నృత్యం చేస్తూ అస్వస్థతకు గురై మధ్యాహ్నం సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి ఇంటికి వెళ్ళగా చాతిలో నొప్పిగా ఉందని ఊపిరి ఆడటం లేదని తెలపగా వెంటనే కుటుంబ సభ్యులు 108 కి కాల్ చేసి అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యంలోని మృతి చెందాడు.లక్ష్మణుకు కుమార్తె,కుమారుడు పాప ఇద్దరు పిల్లలు ఉన్నారు. లక్ష్మణ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**శృతి మించుతున్న వేడుకలు**

మొహర్రం మొక్కుల కోసం వేస్తున్న పెద్దపులి వేషాలు అదుపుతప్పుతూ గ్రూపుల ఎదురెదురు పడినప్పుడు తగాదాలతో ఘర్షణలతో శృతి తప్పుతూ మత్తులో నృత్యాలు బాంబుల మోతలతో అపసృతులుగా మారుతున్న వేడుకలు.

# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

**గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా.. మేం రోగులను ఆదుకుంటున్నాం**

**ఎల్ఓసిల ద్వారా 120మందికి పైగా రూ.కోటి వరకు అందజేత**

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో 132 మందికి రూ.32.66లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**



అక్షర విజేత నేలకొండపల్లి
కూసుమంచి: పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక .. పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకుఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో..: కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకట రెడ్డి, మదాసు ఉపేందర్, హఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, భీష్మాచారి, పెంద్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న మిత్రుని కి ఘన సన్మానం





అక్షరవిజేత, తరిగొప్పుల :
తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బానోత్ అనిల్ కుమార్ జర్నలిజంలో 17 సంవత్సరాల పాటు సేవలు అందించి అతి చిన్న వయసులోనే పత్రిక స్థాపించి చేస్తున్న సేవలను గుర్తించిన మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివ్సిటీ న్యూ డిల్లీలోని నీలిమ చౌక్,అజస్మ ప్లాజాలో శనివారం ఏర్పాటు చేసిన స్నాతకోత్సవంలో తెలంగాణా రాష్ట్రం నుంచి బానోత్ అనిల్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ను ప్రదానం చేశారు.2003 - 2004 పదవ తరగతి చదువుకున్న బ్యాచ్ నుండి డాక్టరేట్ అవార్డ్ ను అందుకున్న సందర్బంగా మిత్రులు ఆదివారం అనిల్ కుమార్ ను ఘనంగా సన్మానించి , బ్యాచ్ లో నుండి అవార్డ్ పొందడం తరిగొప్పుల మండలం కే గర్వకారణమని , భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొంది మంచి స్థాయి కి చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కుమార్ వి. సంపత్ రాజశేఖర్ పి రాజు ప్రశాంత్ మధుకర్ సతీష్ వేణు మహేందర్ సంపత్ చిలివేరు సతీష్, శ్రీనివాస్, విజయ్ ( టోని), బిచ్చ, రవీందర్ పాల్గోన్నారు.



## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనం ఎత్తుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

### బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

అక్షర విజేత గజ్వేల్ :

శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి అందరు బాగుండాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆషాడ మాసం బోనాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్న మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ఆషాడ మాసం బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ గజ్వేల్ లో శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం మున్సిపల్ పాలకమండలి ఆలయం పాలకవర్గం ఆధ్వర్యంలో దినదినం అభివృద్ధి చెందుతుందని సకాలంలో వర్షాలు కురిసి అందరు బాగుండాలి%ొ



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు..పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం ఇస్సిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువతో ఘనంగా సన్మానించారు. 50 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చెరడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్ లో ఉండాలంటూ.. ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో హెచ్ఎం వెంకటరామిరెడ్డి ఉపాధ్యాయ బృందం హుస్సేన్, బ్రహ్మనందం, రవీందర్, మల్లయ్య, సుధాకర్, రామచంద్రయ్య, సంపత్ , తిరుపతి, రాజేందర విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్న కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



అక్షర విజేత, కొమురవెల్లి కొమురవెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. వృత్తి రీత్యా వివిధ ప్రాంతాలలో స్థిరపడి, ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకొని ఒకరికి ఒకరు పంచుకున్నారు. వారికి విద్యబుద్దులు నేర్పిన గురువులను పూలమాల వేసి శాలువాతో సత్కారించి జ్ఞపికను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, అతిధులుగా వచ్చిన ఉపాధ్యాయులు, ఐలయ్య, అంజిరెడ్డి, నరహరి, కనుకయ్య, కొండల్ రెడ్డి, ఐలిరెడ్డి, వినోద్, నర్సయ్య తిరుపతి రెడ్డి లు హాజరు కాగ పూర్వ విద్యార్థులు ముత్యం విజయ్ కుమార్, అంబడిపల్లి నవీన్, కనుకయ్య, రవి, బూర్గుల నవీన్, శేషు, రాములు, కనుకమల్లేశం, చిన్న, మహేందర్, సంతోష్, నాగరాజు, మల్లేశం, నర్సింలు, అమినొద్దీన్, శేఖర్. విద్యార్థినిలు పుష్పలత, మాధవి, కవిత, మంజుల, సావిత్రి, లక్ష్మి, పద్మ, సరిత, నవనీత పాల్గొన్నారు.నవీన్, కనుకయ్య, రవి, బూర్గుల నవీన్, శేషు, రాములు, కనుకమల్లేశం, చిన్న, మహేందర్, సంతోష్, నాగరాజు, మల్లేశం, నర్సింలు, అమినొద్దీన్, శేఖర్. విద్యార్థినిలు పుష్పలత, మాధవి, కవిత, మంజుల, సావిత్రి, లక్ష్మి, పద్మ, సరిత, నవనీత పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లను ములకలపల్లి మండలానికి అందించాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

అక్షర విజేత ములకలపల్లి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం దగ్గర సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకొని జరుగుతున్నది ప్రధానంగా గోదావరి ప్రాంతం దగ్గర్లో ఉన్న ములకలపల్లి మండలం లో సాగునీళ్లు లేక ఆదివాసీలు. గిరిజన నేతల ప్రజలు సాగు చేసుకుంటున్నా. భూములకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి సీతారామ ప్రాజెక్టు నీళ్లను అందించాలని ఈ ప్రాంతంలో ఉన్న బీడుభూములకు సాగునీరును అందించి రైతులను ఆదుకోవాలని. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో. ములకలపల్లి మండలం గుట్టగూడెంలో ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే కుమార్ ములకలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ, ప్రధానమైన ప్రాంతం ఇది ఆదివాసి రైతులు గిరిజనేతల రైతులు భూములు వీడు భూములుగా మారుతున్నాయి. పక్కనే ఉన్న గోదావరి జలాలను ఈ మండలానికి ఇవ్వకుండా ఖమ్మం జిల్లా పాలేరు వైరా రిజర్వాయర్లకు తీసుకెళ్లటం సరైంది కాదని. గోదావరికి దగ్గరలో ఉన్న ములకలపల్లి మండలానికి సాగునీరు అందించిన తర్వాత ఖమ్మం జిల్లాకు తీసుకుపోవాలని




నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఆదినారాయణ. చింతల వెంకటేశ్వర్లు. సురేష్. దొబ్బ వెంకటేశ్వర్లు. కొర్రి వీరస్వామి. దుబ్బ రవి కడియం వీరస్వామి. తదితరులు పాల్గొన్నారు,

# భక్తులతో కిక్కిరిసిన శ్రీశైల ఆలయం





అక్షరవిజేత, శ్రీశైలం
శ్రీశైలం దేవస్థానం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది వరస సెలవు దినాలు కావటంతో శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్లలో బారులు తీరారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు క్షేత్రాన్ని సందర్శించారు.స్వామి అమ్మవార్ల దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. స్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారి కుంకుమార్చన పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు.ప్రధాన రహదారులన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది.

# జగన్నాథ రథయాత్ర ప్రారంభించిన ఎం పి డీకే అరుణ

అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో

మహబూబ్ నగర్ టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవ వేడుకలు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని లంచనంగా ప్రారంభించిన ఎంపీ డీకే అరుణమ్మ ఆకట్టుకున్న భక్తుల ఆటపాటలు, స్పెషల్ ఎట్రాక్షన్ గా చిరతల ఆటలు-జై జగన్నాథ మహారాజ్ నమ స్మరణలతో మర్మోగిన టీటీడీ కల్యాణ మండపం పరిసర ప్రాంతాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, చిన్నారులు, మహిళలు



# దౌల్తాబాద్ లో తెలంగాణ ప్రభుత్వ నిషేధిత గుట్కా స్వాధీనం: హత్నూర ఎస్సై సుభాష్

## నమ్మదగిన సమాచారం మేరకు పాన్ డబ్బాపై దాడి చేసి స్వాధీనం చేసుకున్న పోలీసులు

## పట్టుకున్న గుట్కా తంబాకు 30 వేల రూపాయల వరకు విలువ ఉంటుందన్న పోలీసులు

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా ,తంబాకు ,పాన్ మసాలా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం పోలీసులకు అందడంతో దౌల్తాబాద్ లోని తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా ,తంబాకు ,పాన్ మసాలా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం పోలీసులకు అందడంతో దౌల్తాబాద్ లోని దేవులపల్లి గ్రామానికి చెందిన మన్నె పండరి అనే వ్యక్తి పాన్ డబ్బాలో హత్నూర ఎస్సై తన సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా అతని వద్ద నిషేధిత గుట్కా, తంబాకు, పాన్ మసాలా ప్యాకెట్లు లభించగా వాటిని ఇద్దరు వ్యక్తుల సమక్షంలో పంచనామ చేసి స్వాధీన పరుచు కొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. వీటి ఖరీదు విలువ 30 వేల రూపాయల వరకు



ఉంటుందని, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను ,తంబాకు పదార్థాలను ఎవరైనా అమ్మ రాదని హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వం నిషేధిత గుట్కాలను అమ్మినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే 100 లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712661845, 8712656752 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపాలని హత్నూర ఎస్ఐ సుభాష్ ఎస్సై తెలిపారు. వీటి ఖరీదు విలువ 30 వేల రూపాయల వరకు ఉంటుందని, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను ,తంబాకు పదార్థాలను ఎవరైనా అమ్మ రాదని హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వం నిషేధిత గుట్కాలను అమ్మినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే 100 లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712661845, 8712656752 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపాలని హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపారు..

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 15,2024

## మోచి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



అక్షరవిజేత, బోయిన్ పల్లి : వేములవాడ పట్టణంలో మోచి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొండ్లెపు ముత్యం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో నెత్తిన బోనాలతో డప్పు చప్పులతో ర్యాలీగా ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మోచికుల అధ్యక్షులు కొండ్లపు ముత్యం, ఉపాధ్యక్షులు వొటారి కారి బాలయ్య , ప్రధాన కార్యదర్శి ఓటారికారి లక్ష్మీరాజ్యం, కోశాధికారి కావల్ల మహేష్ మరియు కావల్ల శ్రీనివాస్, గోపి చిన్న బాలయ్య బిక్షపతి చిన్నగంగారం ముఖేష్ సత్తయ్య రాజేశం శ్యామ్ ప్రసాద్ మహిళలు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం



అక్షర విజేత కృష్ణ
కృష్ణ మండలకేంద్రంలో గుడెబాల్లూరు గ్రామానికి చెందిన మ్యాకలి తాయప్ప (రైస్ మిల్లు కార్మికుడు ), సంతోషమ్మా (దినసారి కూలి )కుమారుడు ప్రశాంత్ ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా యూట్యూబ్ లో కంప్యూటర్,పాలిటెక్నిక్ కు సంబందించిన వీడియో లు చూస్తూ తెలంగాణ లోనే టాప్ 10 కాలేజీ లో ఒకటి అయినా నల్గొండ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ లో సీట్ పొందడం జరిగింది అని తల్లీ తండ్రులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు అలాగే గ్రామంలోని మేరీ మెమోరియల్ స్కూల్ లో చదివిన విద్యార్థి అయినందుకు పాఠశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు ప్రశాంత్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం చేసారు.

## ప్రజాభవన్ లో నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



అక్షర విజేత పిట్లం
ఈరోజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసం ప్రజాభవన్ లో నల్ల పోచమ్మ అమ్మవారికి నిర్వహించిన బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.. ఈ ఉత్సవాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారి సతీమణి తోట అర్చన పాల్గొన్నారు..బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , విశిష్ఠ అతిథులుగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు,పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు హాజరయ్యారు..హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ,నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ ఉత్సావాల్లో పాల్గొన్నారు..

## మాదకద్రవ్యాల గురించి పాఠశాలలో పిల్లలకు తెలపాలి

అక్షర విజేత కృష్ణ
గ్రామాలలో ఉన్న ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యము చేపినట్టు పిల్లలకు మత్తు మద్యం బీడీ సిగరెట్ తంబకు గుట్కాలు తినకుండా త్రాగకుండా ఉండాలని టీచర్లు విద్యార్థులకు వివరంగా తెలుపాలి అని చిన్న పెద్ద ఆడవారితో ఎలా ఉండాలి అని తెలుపే బాధ్యత ప్రతి టీచర్ తీసుకోవాలి అని పిల్లల యొక్క తల్లి తండ్రులు కోరుతున్నారుగామాలలో ఉన్న ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యము చేపినట్టు పిల్లలకు మత్తు మద్యం బీడీ సిగరెట్ తంబకు గుట్కాలు తినకుండా త్రాగకుండా ఉండాలని టీచర్లు విద్యార్థులకు వివరంగా తెలుపాలి అని చిన్న పెద్ద ఆడవారితో ఎలా ఉండాలి అని తెలుపే బాధ్యత ప్రతి టీచర్ తీసుకోవాలి అని పిల్లల యొక్క తల్లి తండ్రులు కోరుతున్నారు

# ప్రతిభవంతమైన విద్యార్థులకు బంగారు పథకాలు బహుకరించిన అర్బన్ ఎమ్మెల్యే






అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఆర్యవైశ్య ఆఫీసియల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంగారు పథకాల బహుకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఎస్ఎస్ సీ, ఇంటర్, ఎం సెట్, నీట్, ఐఐటి లలో అత్యంత ప్రతిభ కనపర్చిన 23 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు ఎమ్మెల్యే బంగారు పథకాలు బహుకరించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ఆర్యవైశ్య లలో ప్రతిభవంతమైన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్య ఒక్కటే మనిషి తలరాతను మార్చే శక్తి ఉందని,విద్యార్థులు బాగా చదువుకొని తల్లితండ్రులకు,ఇందూర్ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని చదువుకునే పేద విధార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. నిజామాబాద్ అంటేనే తెలంగాణ రాష్ట్రంలో మంచి పేరు ఉందని విద్యావంతులు, జాతీయ స్థాయి క్రీడాకారులు మన జిల్లాలో ఉండటం ఇందూర్ కి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలిపెద్ది శంకర్ గుప్త , రాష్ట్ర అధ్యక్షులు, హైదరాబాద్ పోల శ్రీధర్ గుప్త , రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్, కందికొండ శ్రీనివాస్ గుప్త ,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి, హైదరాబాద్, కొండ వీరశేఖర్ గుప్త ,అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం (పట్టణ), ధన్ పాల్ శ్రీనివాస్ గుప్త , అధ్యక్షులు నూతన వైశ్య ఉన్నత పాఠశాల (మాణిక్ భవన్) పెంద్యాల శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయము గజవాడ గణేష్ గుప్త, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ జిల్లా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలు

**. . . ప్రారంభించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**. . . మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు హితవు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన ఉచిత డయాలసిస్ సేవల విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ప్రారంభించారు. డయాలసిస్ విభాగం ద్వారా రోగులకు అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున ఇరవై మంది వరకు డయాసిస్ సేవలు వినియోగించుకోవచ్చని వైద్యులు తెలిపారు. చుట్టుపక్క మండలాల నుండి డయాలసిస్ పేషంట్లు ఇక్కడికి వస్తారని, ఏకకాలంలో ఏడుగురు చొప్పున రోగులకు డయాలసిస్ చేయవచ్చని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ ప్లాంట్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను కలెక్టర్ సందర్శించి, స్థానికంగా గల సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇన్ పేషంట్లను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. వైద్యుల కొరత ఉన్నట్లయితే కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుల నియామకాల కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, తహసీల్దార్ కె.గంగాధర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఆర్.ఎం.ఓ డాక్టర్ అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

# మతోన్మాదం నుండి ప్రజలను రక్షించండి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ.**

**ప్రజల సమస్యల సాధనకై ఉద్యమించండి. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**







అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు పాన్గల్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు, అనంతరం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో, ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన,బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు విమర్శించారు, బిజెపి పాలనలో మతతత్వ రాజకీయాలు పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు బిజెపి పాలనలో కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇవ్వడమే తప్ప, సామాన్య ప్రజలకు రైతులు, కూలీలకు వ్యతిరేకంగా బిజెపి పాలన పనిచేస్తుందని వారు అన్నారు రైతులకు అన్నారు రైతులకు వ్యతిరేకంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలు తీసుకురావడం వల్ల కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని వారు విమర్శించారు అందుకోసమే గతం కంటే బిజెపి ఎక్కువ స్థానంలో ఓడిపోయింది అని అన్నారు, బిజెపి పాలన కొనసాగు సాగడం లేదని వారు విమర్శించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమ్ములు జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాల్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానం కోసం ప్రజలను చైతన్యం పరుస్తూ అన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలను ఐక్యపరుస్తూ బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి రూపకల్పన చేస్తుందని అన్నారు, సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేయాలని, దళితులు గిరిజనులు, బీసీలు మైనార్టీ, సామాజిక వర్గాలపై దాడులను అరికట్టాలని కనీసం విద్యా వైద్యం మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఘన విజయాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు, ప్రజల కోసం పనిచేసే ఎర్రజెండా పార్టీని జరగబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు,ఎర్రజెండా పార్టీ సిపిఎం ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాట0 చేసే పార్టీ సీపీఎం అని అన్నారు,అన్నిరకాల ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారు అన్నారు,సిపిఎం మండల కార్యదర్శి ఎం బాల్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు దళితులకు సామాజిక వర్గాలకు ఇచ్చినటువంటి హామీని అమ్ములు చేయాలని పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని ఇండ్లు, ఇండ్ల స్థలాలు తో పాటు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పాన్గల్ మండల పరిధిలోని 28 గ్రామాలకు సంబంధించిన గ్రామాలలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా తేల్లారాలపల్లి గ్రామంలో. సిపిఎం పార్టీ విస్తృత సాయి సమావేశం జరిగింది. పాన్గల్ మండల నాయకులు జంబులయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. బాల్ రెడ్డి. మండల నాయకులు. ఎం వెంకటయ్య. భీమయ్య. జి వెంకటయ్య. సూర్యవంశం రాము. నిరంజన్. అంజనేయులు. బాబు నాయక్. సేకర్ యాదవ్. పాన్గల్ మండల పరిధిలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు